ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 24-05- 2026 | సంపుటి: 17, సంచిక: 51, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## హీట్ వేవ్‌పై రాష్ట్రవ్యాప్తంగా
# అప్రమత్తంగా ఉండండి

### ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యత

- వడగాల్పులతో 7జిల్లాల్లో 16 మంది మృత్యువాత
- మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున నష్టపరిహారం
- రాష్ట్రంలో తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలపై మంత్రి పొంగులేటి సమీక్ష

**హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) :** ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అధికారులను ఆదేశించారు. వచ్చే మూడు రోజుల్లో వడగాల్పుల ప్రభావం మరింత పెరగనుందని ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాల్పుల పరిస్థితుల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు శనివారం సచివాలయంలో ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్ పరిస్థితులపై జిల్లాల వారీగా నివేదికలను పరిశీలించి, ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యంతో పనిచేయాలని అధికార యంత్రాంగానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో జిల్లాల కలెక్టర్ల నివేదిక ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు,




వరంగల్ అర్బన్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ముగ్గురు చొప్పున జోగులాంబ గద్వాల్, రంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఒక్కరు చొప్పున ఏడు జిల్లాల్లో 16 మంది వడదెబ్బతో మృతి చెందారని

తరువాయి 2వ పేజీలో...

## గోదావరి పుష్కరాలకు
# రూ.1000 కోట్లు

### తెలంగాణ క్యాబినేట్ ఆమోదం

**హైదరాబాద్, మే 22 (ప్రజాకలం) :** హైదరాబాద్ వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో సంబంధిత పనులకు రూ. వెయ్యి కోట్ల కేటాయింపునకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.800 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. దాదాపు మూడు గంటలుకు పైగా సాగిన మంత్రివర్గ సమావేశ వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు వెల్లడించారు. జూన్ 1న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత సంపిణీ ప్రారంభం కానుంది. ఒక్కో నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్ల కేటాయించనున్నారు. నియోజకవర్గంలో 1500 మంది స్థలాలున్న వారికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 14,800 పూరి గుడిసెలు ఉన్నట్లు గుర్తించామని.. రెండో విడతలో వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు సుంత్రి పొంగులేటి తెలిపారు క్యూర్ పరిధిలో (హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా) ఇందిరమ్మ ఇళ కోసం

తరువాయి 2వ పేజీలో...



**తొలి విడతగా రూ.800 కోట్ల మంజూరుకు పచ్చజెండా**

- జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం
- జూన్ 1న ఇందిరమ్మ ఇళ్లరెండో విడత సంపిణీ ప్రారంభం
- ఒక్కోనియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు



చైనాలో బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు...

# 82 మంది మృతి

### భూగర్భంలో చిక్కుకుపోయిన డజన్ల కొద్దీ ప్రజలు

### ఘటనా స్థలానికి వందలాది మంది సహాయక సిబ్బంది

బీజింగ్: చైనాలోని ఉత్తర షాంగ్జీ ప్రావిన్స్‌లోని ఒక బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు సంభవించిన ఘోర ప్రమాదంలో కనీసం 82 మంది మరణించారని, డజన్ల కొద్దీ ప్రజలు భూగర్భంలో చిక్కుకుపోయారని శనివారం ప్రభుత్వ మీడియా వెల్లడించింది.

తరువాయి 2వ పేజీలో...

## మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలనే
# రైతులు సాగు చేయాలి

### రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధునిక టెక్నాలజీలను అందించాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### వ్యవసాయ వర్సిటీ విత్తన వారోత్సవాలు-2026 ప్రారంభించిన మంత్రి



హైదరాబాద్, మే 23 : రాజేంద్ర నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. తొలుత మంత్రి గత ఏడాది స్థాపించిన సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్, టెక్నాలజీ ని సందర్శించి ఆధునిక డ్రోన్స్ వినియోగం పై చేస్తున్న పరిశోధనల గురించి తెలుసుకున్నారు. భవిష్యత్ వ్యవసాయ రంగం లో కూలీల సమస్య అధికమయ్యే అవకాశం ఉన్నందున డ్రోన్స్ వినియోగం ప్రాముఖ్యత ని గుర్తు చేసారు. తదనుగుణం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన డ్రోన్ ఆధారిత వివిధ వ్యవసాయ విధానాల్ని మంత్రి అభినందించారు. అదే విధంగా ఇటీవల SBI - CSR నిధుల సాయం తో అభివృద్ధి చేసిన రోబోటిక్స్ మరియు సెన్సర్ బేస్డ్ ప్రయోగశాలని సందర్శించి ఇప్పటికే కొన్ని రోబోలని వ్యవసాయ రంగం లో ఉపయోగించే విధంగా అభివృద్ధి చేసినందుకు వ్యవసాయ

తరువాయి 2వ పేజీలో...

# బాదుడే బాదుడు..

## మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

### దేశవ్యాప్తంగా మరోసారి పెరిగిన ఇంధన ధరలు

### మళ్లీ 'పెట్రో' మంట! 10 రోజుల్లో 3వ సారి పెరిగిన ఇంధన ధరలు

### లీటర్ పెట్రోల్‌పై 87 పైసలు - డీజిల్‌పై 91 పైసల చొప్పున పెంపు




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా మరోసారి ఇంధన ధరలు పెరిగాయి. శనివారం నాడు లీటర్ పెట్రోల్ పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల చొప్పున పెంచబడ్డాయి. పది రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు మూడోసారి పెరిగాయి. హైదరాబాద్ లో లీటర్ పెట్రోల్ ధర రూ.112.74, లీటర్ డీజిల్ ధర రూ. 100.88కి పెరిగింది. ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు 87 పైసలు పెరిగి, రూ. 98.64 నుండి రూ. 99.51కి చేరింది. డీజిల్ ధరలు 91 పైసలు పెరిగి, రూ. 91.58 నుండి రూ. 92.49కి చేరాయి.

తరువాయి 2వ పేజీలో...



2లో

### ఏఐసీసీ దృష్టిలో బెస్ట్ పీసీసీ తెలంగాణ

## కలం కౌంటర్




## మీ కరెంట్‌ను
# ఇక అమ్ముకోవచ్చు..

### - ఎనర్జీ ట్రేడింగ్‌ను తెచ్చిన స్టార్టప్ 'రెంజీ'
### - కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మే 23 (ప్రజాకలం) :** భారతదేశ ఇంధన రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కించేలా, దేశంలోనే మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ఆధారిత రెసిడెన్షియల్ సోలార్ సర్వీసెస్ ప్లాట్‌ఫారమ్ 'రెంజీ' అందుబాటులోకి వచ్చింది. శనివారం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో జరిగిన 'రెనర్జైజ్ 2026' జాతీయ స్థాయి కాంక్లేవ్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ సరికొత్త సేవలను అధికారికంగా ప్రారంభించారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ, స్టార్టప్ అండ్ పాలసీ లీడర్‌షిప్

తరువాయి 2వ పేజీలో...



### ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను
# వేగవంతం చేస్తాం

**హైదరాబాద్, మే 23 (ప్రజాకలం) :** పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్‌గా మారుస్తామని, తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ప్రాంగణంలో శనివారం "డెస్టినేషన్ తెలంగాణ - రోడ్ అహెడ్" పేరిట నిర్వహించిన ప్రతిష్టాత్మక పర్యాటక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

- పర్యాటక రంగ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం
- ప్రతిపాదనలతో రండి.. ప్రాజెక్టులను కలిసి పూర్తి చేద్దాం
- ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేస్తాం
- పర్యాటక రంగంలో కొత్త ఆవిష్కరణలకు, సృజనాత్మకతకు పెద్దపీట
- పర్యాటక సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు



# గోదావరి పుష్కరాలకు రూ.1000 కోట్లు

మొదటి పేజీ తరువాయి...

సుమారు 7 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని. స్థలాలు ఉన్న 18,500 మందికి ఈ నెలాఖరు వరకు ప్రొసీడింగ్స్ ఇస్తామని వెల్లడించారు.

**రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలు :**

రాష్ట్రంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మొత్తం 2 లక్షల 50 వేల మంది పేద కుటుంబాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రతి నియోజకవర్గానికి 2 వేల చొప్పున ఇళ్లను మంజూరు చేయాలని నిర్ణయించింది.

ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించి గోడలు, శ్లాబు దశలో నిలిచిపోయిన వాటిని కూడా పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. పునాదులు పూర్తయి గోడలు, శ్లాబు పడని ఇళ్లకు రూ.3 లక్షలు, గోడలు పూర్తయి శ్లాబు నిలిచిపోయిన ఇళ్లకు రూ.2 లక్షలు చొప్పున అందిస్తాం. అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు నియోజకవర్గానికి 500 ఇళ్లకు చొప్పున నిధులు కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానించింది.

తొలి విడతలో నిర్మాణం ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్లలో జూన్ రెండు నాటికి దాదాపు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరుగుతాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం కొఠారి గ్రామంలో కొలాం ఆదివాసీలకు ప్రభుత్వం కట్టించిన 28 ఇందిరమ్మ ఇళ్లను జూన్ 1వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించాం. జూన్ 1వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులందరం అక్కడికి వెళ్లి ఈ కార్యక్రమంలో పాల్గొంటాం. హైదరాబాద్ మహానగరం క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో అల్పాదాయ వర్గాల వారి కోసం లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది.

తెలంగాణ రాష్ట్రంలో వివిధ దఫాలుగా చేసిన సర్వేల ప్రకారం 15 వేల కుటుంబాలు గుడిసెల్లో నివాసం ఉంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వెంటనే ఆ కుటుంబాలన్నింటికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించాలని రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించింది. గుడిసెలు లేని ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలపాలని క్యాబినెట్ నిర్ణయించింది.

వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7వ తేదీ వరకు జరగనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి వివిధ పనులు చేపట్టేందుకు రూ.1000 కోట్ల నిధులకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తొలి విడతగా రూ.300 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

విద్యుత్ పంపిణీ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న =ఋూలో చేరేందుకు తెలంగాణ డిస్కంలు తయారు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

ప్రభుత్వం పాఠశాలలతో పాటు అన్ని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకూ ఉదయం అల్పాహారంతో పాటు పాలు అందించాలని నిర్ణయించింది.

రాష్ట్రంలోని ఐజమీలాను మార్క్ ఫెడ్లో విలీనం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. TGRICని (తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) హాకాలో విలినం చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూ సేకరణ, పునరావాసం, మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.587 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

తెలంగాణను 2030 నాటికి ప్రపంచంలోని టాప్ 5 లైఫ్ సైన్సెస్ హబ్‌లలో ఒకటిగా నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. అందుకే నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ 2026-30ని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. దావోస్లో ఈ పాలసీని లాంఛనంగా ఆవిష్కరించాం.

ఈ పాలసీ ద్వారా వచ్చే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలతో పాటు 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం.

లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్, మెడికల్ ఇన్నోవేషన్ రంగాల్లో భారీ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తాం. యువతకు పరిశోధన, తయారీ, డిజిటల్ హెల్త్, గ్లోబల్ ఇన్నోవేషన్ రంగాల్లో మంచి అవకాశాలు కల్పిస్తాం.

ఇప్పటివరకు ఎక్కువగా తయారీ మీద దృష్టి ఉంటే, ఇక నుంచి విలువైన ఇన్నోవేషన్ మీద ఎక్కువ ఫోకస్ పెడతాం.

రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ యూనిట్లను కూడా పరిశ్రమలుగా గుర్తించే విధంగా ఈ పాలసీలో మార్పు తీసుకొస్తున్నాం.

గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్లు తెలంగాణకు రావడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుంది.

## ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను

# వేగవంతం చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పర్యాటక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ సదస్సును నిర్వహించారు. రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తామని అన్నారు. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం కొత్త పర్యాటక పాలసీని తీసుకువచ్చామని తెలిపారు. పర్యాటక రంగంపై పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు, యాజమాన్యాలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతిపాదనలతో పాటు డీపీఆర్‌లను సమర్పిస్తే, ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో భాగంగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుందని, నూతన పర్యాటక విధానంలో భాగంగా అన్ని రకాల ప్రోత్సాహకాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. నిరర్థకంగా ఉన్న ఆస్తులను పర్యాటక అవసరాల కోసం దీర్ఘకాలిక లీజు పద్ధతిలో కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని ద్వారా పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు. పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణలో ఆసక్తి గలవారు కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిపాదనలతో రావాలని కోరారు. ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' ప్రకటనలు జారీ చేయనుందని, దీని ద్వారా ఎంపికైన సంస్థలకు డిజైన్లు, ప్రాజెక్ట్ అంచనాల వ్యయాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. కొన్ని పర్యాటక ప్రాంతాల్లో కనీస అవసరాలైన తాగునీరు, రెస్ట్ రూమ్స్ (టాయిలెట్స్), వసతి గృహాలు, రెస్టారెంట్లు కూడా లేవని, వీటిని అధిగమించేందుకు మౌలిక వసతులు, మొబైల్ గ్లాస్ హౌస్‌లు, కాన్వాస్ టెంట్లు వంటి ఆధునిక వసతుల ఏర్పాటుకు ప్రైవేట్ వ్యక్తులు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు

పర్యాటక రంగం కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది రాష్ట్ర, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే కీలకమైన రంగమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన చిన్న దేశాలు పర్యాటకంపైనే ప్రధానంగా ఆధారపడి ఉన్నాయని ఉదాహరించారు.

పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, ప్రమోట్ చేయడం, అభివృద్ధి చేయడం మనందరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యాటక రంగం వృద్ధి చెందితేనే అనుబంధ పరిశ్రమలు లాభపడతాయని, యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దేశ, విదేశీ పర్యాటకలను ఆకర్షించేలా రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే భువనగిరి కోటలో రోప్‌వే వంటి పర్యాటక ఆకర్షణలపై దృష్టి సారించామని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టీజీటీడీసీ పటుల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రజింత్ నాయక్, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున రావు, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ. విశ్వంభర రావు, ఎక్స్‌పీరియం పార్క్ చైర్మన్ రామడుగు రామ్ దేవ్ రావు, ప్రగతి రిసార్ట్స్ చైర్మన్ జీబీకే రావు, వేద కుమార్, అలంకృత రిసార్ట్స్ ఎండీ ఆదిత్య దీన్ దయాల్, తదితరులు పాల్గొన్నారు.

# హీట్ వేవ్‌పై రాష్ట్రవ్యాప్తంగా అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి...

అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి గారు స్పందిస్తూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు వడదెబ్బ మృతు కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయిల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని ఇందుకు సంబంధించిన ప్రక్రియను త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

ఎండల తీవ్రత అసాధారణ స్థాయికి చేరుకుంటోంది. తీవ్రస్థాయి ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత మరింత పెరిగింది. ఇలాంటి సమయంలో ప్రభుత్వ యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ప్రజల ప్రాణాల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న మండలాలు, గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలని మీడియా, సోషల్ మీడియా, గ్రామస్థాయి ప్రకటనల ద్వారా ఎండలపై అప్రమత్తత కల్పించాలని ప్రజలకు అవసరమైన సమాచారం ప్రతి గంటకు చేరేలా చర్యలు తీసుకోవాలని అని అధికారులను ఆదేశించారు.

బస్ స్టాండ్లు, మార్కెట్లు, ప్రధాన రహదారులు, కార్మికులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే చోట్ల చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. ఒక్క ప్రాణం కూడా ఎండల కారణంగా ప్రమాదంలో పడకూడదని మంత్రి పేర్కొన్నారు.

ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావొద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీలు, నిర్మాణ కార్మికులు, రోడ్లపై పనిచేసే కార్మికులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ప్రతి జిల్లా కలెక్టర్ హీట్ వేవ్ పరిస్థితులను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని మండల స్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి సిబ్బంది వరకు అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఎండదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా అత్యవసర వైద్య సేవలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మనుషుల ప్రాణాలతో పాటు జీవరాశుల సంరక్షణ కూడా మన బాధ్యతేనని గ్రామాలు, పట్టణాల్లో నీటి తొట్టెలు, మట్టి కుండల ద్వారా పక్షులు, జంతువులకు తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భద్రత కోసం అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోందని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ సూచనలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం ఈనెల 26వరకు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ఎండ తీవ్రత, తీవ్రమైన ఉష్ణోగ్రతలు మరియు వడగాల్పులు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని ఈ జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మీ కరెంట్‌ను ఇక అమ్ముకోవచ్చు..

మొదటి పేజీ తరువాయి...

ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైహోమ్స్ గ్రూప్ ఛైర్మన్ రామేశ్వర్ రావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్ రెడ్డి, తెలంగాణ రెడ్కో ఎండీ అనిలా వావిళ్ల తదితర ప్రముఖులు హాజరయ్యారు.

**'రెంజీ' వినూత్న ఫీచర్లు.. కరెంట్‌ను అమ్ముకునే సరికొత్త సాంకేతికత!**

ఈ సదస్సులో 'రెంజీ' సంస్థ వినియోగదారుల కోసం రెండు కీలకమైన విప్లవాత్మక ఫీచర్లను ప్రకటించి అందరి దృష్టిని ఆకర్షించింది.

పీర్-టు-పీర్ ఎనర్జీ ట్రేడింగ్: గృహ వినియోగదారులు తమ రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌లో, తమ అవసరాలకు పోను మిగిలిన అదనపు కరెంట్‌ను ఈ ప్లాట్‌ఫారమ్ నెట్‌వర్క్ ద్వారా ఇతరులకు నేరుగా అమ్ముకోవచ్చు. ఇది సామాన్యులకు అదనపు ఆదాయ వనరుగా మారడమే కాకుండా గ్రిడ్ సామర్థ్యాన్ని పెంచుతుంది.

కస్టమర్ యాప్ & AMC ప్లాట్‌ఫారమ్: రూఫ్‌టాప్ సోలార్ రంగంలో విక్రయాల తర్వాతి సేవలు, మెయింటెనెన్స్ లోపాలను సరిదిద్దడానికి ఈ ప్రత్యేక యాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ యాప్‌ను తెచ్చారు. ఇది సోలార్ సిస్టమ్స్ దీర్ఘకాలం సమర్థవంతంగా పనిచేసేలా చూస్తుంది.

**క్లీన్ ఎనర్జీ ఇప్పుడు ఒక ప్రజా ఉద్యమం: కిషన్ రెడ్డి**

ఈ సందర్భంగా 'రెంజీ' సంస్థ వ్యవస్థాపకుడు ఆకుల మణికంఠ ప్రయత్నాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంలో 'క్లీన్ ఎనర్జీ విప్లవం' నడుస్తోందని, పునరుత్పాదక ఇంధన వినియోగం అనేది ఇప్పుడు కేవలం ప్రభుత్వ విధానంగా కాకుండా ఒక శక్తివంతమైన ప్రజా ఉద్యమంగా మారిందని మంత్రి పేర్కొన్నారు. ఇంటింటికీ సోలార్ విద్యుత్ అందించే 'పీఎం సూర్య ఘర్ యోజన', రైతుల కోసం 'పీఎం కుసుమ్ యోజన', 'నేషనల్ సోలార్ మిషన్' వంటి పథకాల ద్వారా కేంద్రం ఇంధన రంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలబెడుతోందని గుర్తుచేశారు.

**రాష్ట్ర ప్రభుత్వ అలసత్వంపై కేంద్ర మంత్రి అసంతృప్తి**

తెలంగాణలో ఇంధన ప్రాజెక్టుల విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో సోలార్, విండ్ ఎనర్జీతో పాటు పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎల్‌సీ, కోల్ ఇండియా రూ. 10,000 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇందుకోసం గత ఏడాది అక్టోబర్‌లోనే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినా, ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదు' అని మంత్రి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, అవసరమైన భూమి కేటాయింపులు జరిపి ఈ రూ. 10,000 కోట్ల భారీ నిధులను, పెట్టుబడులను ఉపయోగించుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. భారతదేశంలో వికేంద్రీకృత ఇంధన వ్యవస్థలను బలోపేతం చేయడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పర్యావరణ అనుకూల ఇంధన స్వయంసమృద్ధిని సాధించడానికి 'రెనర్జైజ్ 2026' సదస్సు ఒక దిక్సూచిగా నిలుస్తుందని వక్తలు వెల్లడించారు.

## చైనాలో బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు..

# 82 మంది మృతి

మొదటి పేజీ తరువాయి...

అధికారిక వార్తా సంస్థ జిన్హువా ప్రకారం, చాంగ్జీ నగరంలోని లియుషెన్యు బొగ్గు గనిలో ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో సుమారు 247 మంది కార్మికులు భూగర్భంలో చిక్కుకుపోయారని ఆ సంస్థ తొలుత నివేదించింది. ఎనిమిది మంది మరణించారని, మరో 38 మంది భూగర్భంలో చిక్కుకుపోయారని శనివారం తెల్లవారుజామున ఒక వార్తా సంస్థ నివేదించిన తర్వాత, మృతుల సంఖ్య పెరిగింది. పేలుడుకు గల కారణంపై దర్యాప్తు జరుగుతోందని, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపింది.

ఘటనా స్థలానికి వందలాది మంది సహాయక సిబ్బందిని పంపారు. ఘటనా స్థలంలో పారామెడికల్ సిబ్బంది స్ట్రెచర్లను మోసుకెళ్లడం, వాటి వెనుక అంబులెన్స్‌లు కనిపించడం రాష్ట్ర మీడియా ప్రసారం చేసిన దృశ్యాల్లో కనిపించింది. 100 మందికి పైగా వ్యక్తులను ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఘటనా స్థలంలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక కాలమానం ప్రకారం 19:29 గంటలకు (11:29 +మీ), షాన్‌క్సీలోని ఒక బొగ్గు గనిలో పేలుడు సంభవించిందని, ఈ ఘటన జరిగిన సమయంలో 247 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన అనంతరం, క్షతగాతులకు చికిత్స అందించడంలోనూ, ప్రాణాలతో బయటపడిన వారి కోసం గాలించడంలోనూ ఎటువంటి ప్రయత్నాన్నీ విడిచిపెట్టవద్దని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు.

# బాదుడే బాదుడు..

మొదటి పేజీ తరువాయి...

పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా పెరిగిన ఇంధన వ్యయాల దృష్ట్యా, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు మే 15న ధరలను పెంచడం ప్రారంభించాయి. ధరల పెంపు జరగడం ఇది మూడవసారి. అప్పటి నుండి, ఇంధన ధరలు లీటరుకు దాదాపు రూ. 5 మేర పెరిగాయి. నాలుగేళ్లకు పైగా కాలంలో ఇంధన ధరల పెంపు ఇదే మొదటిసారి. దీనిని అనుసరించి, మే 19, 2026న ఇంధన ధరలు రెండవసారి పెంచబడ్డాయి. సగటున, పెట్రోల్, డీజిల్ ధరలు రెండింటిలోనూ లీటరుకు 90 పైసల చొప్పున పెంపు జరిగింది. పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా, భారతదేశంలోని ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలపై పడుతున్న ఒత్తిడిని భర్తీ చేసేందుకు ధరలను పాక్షికంగా పెంచారు. ఆ ప్రాంతంలో నెలకొన్న ఈ సంఘర్షణ ఫలితంగా 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్' మూసివేయబడింది. ప్రపంచ చమురు రవాణాలో దాదాపు ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సాగుతుంది. ఈ మూసివేత ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్లపై ప్రభావం చూపడంతో పాటు, ఒక అపూర్వమైన ప్రపంచ సంక్షోభానికి దారితీసింది. శనివారం నాడు ఢిల్లీ-NCRలో సంపీడన సహజ వాయువు ధరలు కూడా కిలోకు రూ. 1 చొప్పున పెంచబడ్డాయి. గత వారం, ప్రధాని నరేంద్ర మోదీ ఇంధన వినియోగాన్ని తగ్గించి, ప్రజా రవాణా వినియోగాన్ని పెంచాలని పౌరులను కోరారు. భారతదేశ విదేశీ మారక నిల్వలను పరిరక్షించుకోవడానికి బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలని కూడా ఆయన భారత పౌరులకు విజ్ఞప్తి చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలపై వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఏఐసీసీ దృష్టిలో బెస్ట్ పీసీసీ తెలంగాణ

హైదరాబాద్, మే 23 (ప్రజాకలం) :

తెలంగాణలో అక్రమంగా ఓట్ల తొలగింపును అడ్డుకుంటామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బెంగాల్ లో 31 లక్షల ఓట్లు చేర్చి.. 93 లక్షల ఓట్లు తొలగించారని ఆరోపించారు. పశ్చిమ బెంగాల్ లో టీఎంసీ ఓడింది కూడా 30 లక్షల ఓట్ల తేడాతోనే అన్నారు. రాష్ట్రంలోధాన్యం దిగుబడి పెరగటంతో కోనుగోళ్లలో కొంత జాప్యమైందని వివరించారు. తన పనితీరును ఏఐసీసీ లేదా సీఎం బేరీజు వేస్తారని ఆయన వెల్లడించారు. పత్రికలు, చానల్స్ కు ఎవరి అభిప్రాయం వాళ్ల కు ఉంటుందన్నారు. పీసీసీ మార్పులో ఏఐసీసీదే తుది నిర్ణయమని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. ఏఐసీసీస దృష్టిలోబెస్ట్ పీసీసీ తెలంగాణ అని కేసీ వేణుగోపాల్ చెప్పారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

**కేబినెట్ విస్తరణతో పీసీసీకి సంబంధంలేదు**

మంత్రివర్గ విస్తరణతో పీసీసీకి సంబంధం లేదని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. టిపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ చిట్‌చాట్ నిర్వహించారు. హరీష్‌రావు ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని అంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదు..రద్దు చేసేది లేదని ఎద్దేవా చేశారు. ఫ్యూచర్ సిటీ తెలంగాణ రాష్ట్రానికి తలమానికం అన్నారు. ట్రాఫిక్ సమస్యతో హైదరాబాద్‌లో నరకం కనిపిస్తోందన్న మహేశ్ గౌడ్ అందుకే అన్ని హంగులతో ఫ్యూచర్ సిటీ ప్లాన్ చేశామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుందని, ప్రధాని నరేంద్ర మోదీ వచ్చి అరకొర నిధులు ఇచ్చి వెళ్లారని మండిపడ్డారు. మోదీకి కొత్త రాష్ట్రాన్ని ఆదుకోవాలనే ఆలోచన లేదని తెలిపారు.

## మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలనే

# రైతులు సాగు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలని మంత్రి అభినందించారు. జ-ణూ లో భాగం అయిన RS&GIS ల్యాబ్ ని సందర్శించి ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అందించిన ఉపగ్రహ ఆధారిత గణాంకాల గురించి తెలుసుకున్నారు. రాష్ట్రం లోని రైతాంగం యాజమాన్యం పరిధి లో ఉన్న మొత్తం భూమి లో సుమారు 9.3 శాతం భూమి సాగు లో లేదని ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగం గా వ్యవసాయ విశ్వవిద్యాలయం తలపెట్టిన విత్తన వారోత్సవాలు కార్యక్రమాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించి పది మంది రైతులకు వివిధ పంటలకి చెందిన నాణ్యమైన మూల విత్తనాలని పంపిణీ చేశారు.

విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం చాలా అభినందనీయం అని మంత్రి అన్నారు.కొన్ని విత్తన కంపెనీల మాయ మాటలకి మోసపోకుండా రైతులు ఈ నాణ్యమైన విత్తనాలు వినియోగించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

అదే విధంగా రైతులు మార్కెటింగ్ అవకాశాలు ఉన్న పంటలనే సాగు చేయాలని, పంట మార్పిడి విధానాలని అనుసరించాలన్నారు. 60 ఏళ్ల క్రితం ఏర్పాటు అయిన ఈ వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సహా అనేక మంది మహానుభావుల తోడ్పాటు తో దేశం లో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిందని మంత్రివర్యులు అభిప్రాయపడ్డారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తోడ్పాటు తో విశ్వవిద్యాలయం ఇంకా పురోగతి సాధిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు నిరంతరం రైతుల తో మమేకం అయి వారికి కావలసిన పరిష్కారాలు అందించాలన్నారు. అదే విధంగా ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న అనేక అదునాతన టెక్నాలజీ లని విశ్వవిద్యాలయం రైతాంగానికి అందుబాటులోకి తీసుకొని రావాలని మంత్రి విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి సూచించారు. సాగుకు కీలకం అయిన నాణ్యమైన విత్తనాలని రైతాంగానికి అందించాలనే ఉద్దేశం తో గత ఏడాది నుంచి ఈ విత్తన పంపిణి కార్యక్రమం చేపట్టామని వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు.

ఈ కార్యక్రమం లో పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరామ్,డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ నీలిమ, డాక్టర్ వెంకటేశ్వర్లు,డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డాక్టర్ వై.చంద్రమోహన్ శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో అధికారుల వైఫల్యం..

## ఛాపర్ లోనే సీఎం, మంత్రులు - 15 నిమిషాలు ఛాపర్ లోనే సీఎం, మంత్రులు

యాదాద్రి భువనగిరి,మే23: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టలో రూ.99.55 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేసేందుకు శనివారం ఉదయమే వెళ్లారు. అయితే అక్కడ జిల్లా అధికారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. సీఎం, మంత్రుల హెలికాప్టర్ (చాపర్) నిర్దేశిత వేద పాఠశాల శంకుస్థాపన ప్రాంగణమైన పెద్దగుట్టపై ల్యాండ్ అయినప్పటికీ, అక్కడ వారికి స్వాగతం పలికేందుకు కనీసం ఒక్క జిల్లా ఉన్నతాధికారి కూడా అందుబాటులో లేకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ ప్రోటోకాల్ లోపం, అధికారుల సమన్వయం లేని కారణంగా సీఎం రేవంత్ రెడ్డి, తోటి మంత్రులు 15 నిమిషాల పాటు చాపర్ లోనే వేచి ఉండాల్సి వచ్చింది. వీఐపీ పర్యటనలో జిల్లా యంత్రాంగం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సచివాలయ వర్గాలు సీరియస్ అయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టలో వేద పాఠశాల నిర్మాణ పనులతో పాటు



మొత్తం రూ.99.55 కోట్ల ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినా అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# సత్వరమే వీధి కుక్కలను తరలించాలి

## - జగిత్యాల 50 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ములస్తం లావణ్య



జగిత్యాల ప్రతినిధి మే 23 (ప్రజాకలం) సత్వరమే వీధి కుక్కలను పట్టించి పట్టణం నుండి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జగిత్యాల 50 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేష్ జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ములస్తం లావణ్య మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని అనేక వార్డులలో గల వీధి కుక్కలకు చర్మవ్యాది సోకి విచక్షణా రహితంగా వృద్ధులు, పిల్లలు, మహిళలపై దాడి చేస్తూ, కాటు వేస్తున్నందున ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. జగిత్యాలలో వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉందని, వాటికి ప్రస్తుతం మాంజ్ సార్కోపిక్ మాంజ్ లాంటి వ్యాధుల బారిన పడ్డాయన్నారు. సూక్షజీవి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని, దీని వల్ల కుక్కలు నిరంతరం గోక్కుంటూ చర్మాన్ని కొరుక్కుంటున్నాయన్నారు. జుట్టు రాలడం, చర్మం ఎర్రబడి పొలుసులుగా మారుతుందన్నారు. వీధికుక్కల వల్ల చర్మవ్యాధులతో ఉండడం వలన అనేక వార్డులలో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారని లావణ్య వాపోయారు. పాఠశాలకు వెళ్ళే విధ్యార్థిని విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అనేక రోజుల నుండి వివిధ వార్డులలో ప్రజలు మున్సిపాలిటి ఫిర్యాదు చేసినా, పత్రికల ద్వారా తెలియజేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పొరుగు పట్టణాలకు వెళ్ళి రాత్రి వారి ఇళ్ళకు చేరుకోవాలంటే అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. రాత్రి పూట అత్యవసర పరిస్థితుల్లో వీధుల్లో నడవాలంటే కుక్కలు ఎక్కడి వచ్చి దాడిచేస్తాయోనని భయం,భయంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారని తెలిపారు. కొన్ని సందర్భాలలో పట్టపగలే వింతవింతగా ప్రవర్తిస్తూ, మూకుమ్మడిగా వెంటపడుతున్నాయన్నారు. ఆ సమయంలో ఎక్కడి పరిగెత్తలేక, వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నట్లు లావణ్య వివరించారు. మున్సిపల్ మొదటి సమావేశంలో కమిషనర్ కు లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాని ఇంతవరకు ఏలాంటి స్పదన లేక పోవడం చాల బాధాకరం అని ఆందోళన వ్యక్తం చేశారు. 2024లో టి.ఆర్.నగర్ లో 30 లక్షలలతో వీధి కుక్కలకు ఒక భవనం నిర్మాణం నిర్మించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా కుక్కల కుటుంబ నియంత్రణ కొరకు గత కౌన్సిల్లో ఒకొక్క కుక్కకు రూ.1450 చొప్పున 70 లక్షలకు రూపాయలు కేటాయించి అందులో ఎంత ఖర్చు చేశారో అధికారులకే తెలియాలని అన్నారు. ఈ అంశంపై అనేకసార్లు పత్రికల్లో రావడం జరిగిందని, కాని కుక్కల కుటుంభ నియంత్రణ మాత్రం జరుగలేదన్నారు. వాటి సంతతి అంతకంతకు పెరుగుతూనే ఉందని, అనేక వార్డులలో వార్డు ఎన్ని ప్రచారానికి పోయిన అభ్యర్థులు అందరికి కూడా ప్రధానంగా కుక్కల బెడదగా ఉందని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఓట్లు అడిగినది వాస్తవం అని అన్నారు. అతి కొద్ది రోజులలో పాఠశాలలు, కళాశాలలు, ప్రారంభం అవుతున్న కారణంగా తొందరగా ఏలాంటి పొరపాట్లు లేకుండా, అవినీతి తావు లేకుండా వీధికుక్కలను పట్టించి పట్టణం నుండి తరలించి పట్టణ ప్రజల అతి ముఖ్యమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని 50 వార్డు కౌన్సిలర్ ములస్తం లావణ్య మహేశ్ శనివారం నాడు జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

ఎండపల్లి, మే 23 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి, మారేడుపల్లి గ్రామాల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీమతి బి.ఎస్ లత మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని బిఎస్ లత అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలం లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను పారదర్శకంగా నిర్వహించా లని సూచించారు. వరి ధాన్యం లోకం వేసి నంక సగం ధాన్యం తూకం, నిలువ నిలువ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారుల కు తెలిపారు. అదేవిధంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదే విధంగా మిల్లుల వద్ద త్వరగా అన్ లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటు లో ఉంచు కొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను



వేగవంతం చేయడం తో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మిల్లు వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధి కారులు నిరంతరం పర్య వేక్షణ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ ఎంపీడీవో దొండ కృపాకర్ సివిల్ సప్లై ఎఫ్ఐ స్వామి సంబంధిత అధికారులు ముంజంపల్లి గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి లింగారెడ్డి, మారేడుపల్లి గ్రామ సర్పంచ్ బాల్సాని శారద-మల్లేశం గౌడ్, వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పక్కనబెట్టి.. వ్యక్తిగత దూషణలా

## - బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ధ్వజం




పెద్దపల్లి,మే 23: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులు,ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పరిష్కరించడం పక్కనబెట్టి, బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షాలపై వ్యక్తిగత దూషణలకు,బెదిరింపులకు దిగడం సరైన పద్ధతి కాదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎండలు తీవ్రంగా మండిపోతున్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నా, కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ధాన్యం, మొక్కజొన్న అమ్ముకోవడానికి వచ్చిన రైతులు, మహిళలు తీవ్రమైన వడగాల్పుల మధ్య కూర్చోవడానికి నీడ లేక,తాగడానికి మంచి నీరు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దపల్లి డీసీఎంఎస్ గోదాం వద్ద కేవలం ఆన్‌లైన్ ఎంట్రీలు,తంబ్ ఇంప్రెషన్ల కోసమే రైతులు మూడు నాలుగు రోజుల పాటు వేచి చూడాల్సి వస్తోందని,అధికారులు అందుబాటులో లేకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో గొనె సంచులు,సుతులి సైతం రైతులు సొంతంగా కొనుక్కోవాల్సిన దుస్థితి దాపురించిందని, ట్రాక్టర్లు ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తూ సాధారణ రైతులను ఇబ్బంది పెడుతున్నారని దుయ్యబట్టారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నియోజకవర్గ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో నికరంగా 40 కిలోల 650 గ్రాములు మాత్రమే తూకం వేసేవారని గుర్తుచేస్తూ, నేడు ప్రతి ఐకేపీ సెంటర్‌లో క్వింటాలుకు 2 నుండి 3 కిలోల వరకు తరుగు పేరిట అదనంగా తూకం వేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. ఎ-గ్రేడ్ ధాన్యాన్ని సైతం కావాలనే బి-గ్రేడ్ కింద మార్చి,క్వింటాలుకు 20 రూపాయల చొప్పున తగ్గించి దోపిడీకి తెరలేపారని,దీనిపై తాము వీడియో ఆధారాలతో సహా ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య వ్యవహారశైలిపై రాజ్‌కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ,పట్టణంలోని 36 వార్డుల్లో ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక,తాగునీరు అందక,వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతుంటే,పట్టణ సమస్యలను పరిష్కరించడం చేతకాని మల్లయ్య ఆరుసార్లు ప్రజాప్రతినిధిగా గెలిచానని చెప్పుకుంటూ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన తీర్మానాల పనులనే ఇప్పుడు తామేదో చేసినట్లు మార్పులు చేసుకుంటున్నారే తప్ప,ఈ కొత్త పాలకవర్గం సాధించింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు మార్కెట్ యార్డులో కనీసం సీరియల్ రిజిస్టర్ నిర్వహించడం,రైతులకు సదుపాయాలు కల్పించడం రావడం లేదని, పదవులు శాశ్వతం కాదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఆకాశం మేఘావృతమై వర్షం వస్తే పంట కొట్టుకుపోతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారని,ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ కక్షసాధింపు రాజకీయాలు,అనవసర ప్రసంగాలు పక్కనబెట్టి,యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలకు తగినన్ని లారీలను, హమాలీలను,బార్దానాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు ప్రతిపక్షంగా బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో పోరాడుతూనే ఉంటుందని ఉప్పు రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం




## -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,మే 23:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 6వ రోజు ఉద్యోగ సాధన మేళా.నిర్వహించడం జరిగింది. శనివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ సాధన మేళాలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టామని,జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఉద్యోగ సాధనమేళా ఏర్పాటు చేసి జిల్లా యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని టాస్క్,జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని,ఈ ఉద్యోగ అవకాశాలను యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.అనంతరం,యూత్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచి పాల్గొన్న విద్యార్థులకు కలెక్టర్ ప్రత్యేక మెమెంటోలను అందజేసి అభినందించారు.అదేవిధంగా,ఈ మెగా జాబ్ మేళాలో వివిధ ఉద్యోగాలకు ఎంపికైన అర్హులైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్, జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారి ఎం.రాజశేఖర్, జి.ఎం డి.ఐ.సి కీర్తికాంత్,టాస్క్,డీట్ అధికారి కౌసల్య,ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్,వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ఆఫీసర్లు,అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు,పీఈటీ కుమార్,పీఈటీ దుర్గాప్రసాద్,వివిధ ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,మే23:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)
రామగుండం నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో చేపడుతున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులు,మున్సిపల్ రోడ్ల అభివృద్ధి,రెవెన్యూ శాఖ పనులు,డ్రెయినేజీ నిర్మాణాలు,ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ శాఖ పనులు, 2బిహెచ్‌కే గృహ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏ పని కూడా ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని,పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని,పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, బి.గంగయ్య,సీపీవో రవీందర్,ఈఈ పీఆర్,ఆర్ అండ్ బి.ఈ.ఈ.భావ్ సింగ్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళన సభ ను విజయవంతం చేయాలి

## - లోక కళ్యాణం కోసం హిందూ సమాజం మేలుకోవాలి

( వరంగల్/ పర్వతగిరి) మే 23, ప్రజాకలం ప్రతినిధి
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని జె ఆర్ ఆర్ గార్డెన్ లో ఈ నెల 24 న సాయంత్రం 5:00 గంటలకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నేతలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని జే ఆర్ ఆర్ గార్డెన్లో సభ ఏర్పాట్లను పరిశీలించి అనంతరం పట్టణ కేంద్రంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందించి సభకు వారిని ఆహ్వానించారు. ముందుగా అంబేద్కర్ సెంటర్ నుంచి జి ఆర్ ఆర్ గార్డెన్ వరకు నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ, హిందూ ధర్మం, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు చాటిచేబుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు హిందూ సమ్మేళనం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పర్వతగిరి మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం నిర్వహించడం ప్రతి ఒక్కరు అదృష్టంగా భావించాలని దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం



చుట్టిందన్నారు. సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ముఖ్య వక్తలుగా సంగవక్త లక్ష్మణ సుధాకర్, మహిళా వక్త వసుంధర, స్వామిజీ శ్రీ జ్ఞాన చైతన్య నందస్వామీ జీ , గూడెల్లి శివప్రసాద్ హాజరవుతారని తెలిపారు. హిందూ సమ్మేళనానికి ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున హిందువులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు స్థానిక సర్పంచ్ చీదురు శంకర్, అధ్యక్షులు చీదురాల వేణుగోపాల్, వ్యాఖ్యాత గూడెల్లి శివప్రసాద్, కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, సంపెల్లి పరమేశ్వరరావు, చెవ్వ రాము, శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయులు సురేందర్ రావు, రాణా ప్రతాప్, కోల్లూరి రవి, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో మంటలు

## - అసుపత్రిలో ఉన్నా అప్రమత్తంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ సారంగపాణి

## - వరంగల్ నుంచి ఫైర్ సిబ్బందిని రప్పించి ధాన్యాన్ని కాపాడిన చొరవ







మే 23 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)
వర్ధన్నపేట పట్టణంలోని కోనాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో స్థానికంగా కలకలం రేగింది. కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యానికి మంటలు వ్యాపించే ప్రమాదం ఏర్పడగా, సమయోచిత చర్యలతో పెద్ద నష్టం తప్పింది. ఈ ఘటనపై 12వ డివిజన్ కౌన్సిలర్ తిరుపెల్లి వాణి-కుమారస్వామి వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణికి సమాచారం అందించారు. ఆ సమయంలో తన తల్లిని వైద్య పరీక్షల నిమిత్తం హనుమకొండ ఆసుపత్రికి తీసుకెళ్లిన చైర్మన్, పరిస్థితి తీవ్రతను గుర్తించి వెంటనే స్పందించారు. వర్ధన్నపేటలో అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వరంగల్ నుంచి ఫైర్ సిబ్బందిని అత్యవసరంగా రప్పించి సహాయక చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఎల్. వెంకన్న, జి. కుమారస్వామి, వై.ఎం.ఎం. ప్రసాద్, ఎల్. కరుణాకర్, వజిత్ తదితరులు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెద్ద ఎత్తున ధాన్యం దగ్ధమయ్యే ప్రమాదం తప్పింది. సమాచారం అందిన వెంటనే స్పందించి ధాన్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్న చైర్మన్ సారంగపాణికి రైతులు, ధాన్యం నిల్వదారులు కృతజ్ఞతలు తెలిపారు. వ్యక్తిగత పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ ప్రజా సమస్యను తన సమస్యగా భావించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు సైతం చైర్మన్ పాలకుర్తి సారంగపాణి సేవలను ప్రశంసిస్తూ, ఏ సమస్య వచ్చినా గంటల వ్యవధిలో స్పందించి పరిష్కరించే ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపు పొందుతున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న చైర్మన్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజా కలం

ఆదివారం, మే 24, 2026

## జెన్-జెడ్ ఉద్యమంగా కాక్రోచ్ జనతా పార్టీ

ఒక వ్యక్తికి వచ్చే కోపం.. పదిమందికి వస్తే అది ఉద్యమంగా మారుతుంది. ఆ తర్వాత అనేక గళాలు దానికి తోడైతే అప్పుడు దాన్ని తీవ్రత మారిపోతూ ఉంటుంది. ఇటువంటి ఉద్యమాలు ఈ ప్రపంచంలో చాలా జరిగాయి. చాలా మార్పులకు కారణమయ్యాయి. వ్యక్తులను దించేశాయి. వ్యవస్థలను మార్చేశాయి. నిద్రాణమైన సమాజాన్ని చైతన్యవంతం చేశాయి. అందుకే ఆగ్రహం అనేది ఒక వ్యక్తిలో అర్థవంతంగా కలిగితే కచ్చితంగా అది వ్యవస్థను మారుస్తుందని నిపుణులు అంటుంటారు.మనదేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నిరుద్యోగ యువతను బొద్దింకలుగా పోల్చారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ప్రచారం వేరే విధంగా మొదలైంది. కాక్రోచ్ అని సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు జనరేషన్ జెడ్ లో ఆగ్రహాన్ని కలిగించాయి. ఆ తర్వాత సామాజిక మాధ్యమాలలో క్యాంపెయిన్ మొదలైంది. ఆ ఉద్యమం ఇప్పుడు ప్రకంపనలకు దారితీస్తోంది.. ఏకంగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటయింది. కాకపోతే అది సోషల్ మీడియాలో మాత్రమే. ఈ పార్టీకి వ్యవస్థాపకుడిగా అభిజిత్ దీప్కేసోషల్ మీడియాలో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే పేరు వినిపిస్తోంది. అదే కాక్రోచ్ జనతా పార్టీ. ఈ సెటైరికల్ వెబ్‌సైట్ కొద్దిరోజుల్లోనే 'బొద్దికల పార్టీ'గా భారతదేశంలోని సోషల్ మీడియాలో సంచలనాలు నమోదు చేస్తోంది. అభిజిత్ దీపక్ అనే వ్యక్తి కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు, కన్వీనర్ అని ఆ పార్టీ వెబ్‌సైట్ చూపుతోంది. అయితే, ఇది ఇన్‌స్టాగ్రామ్‌లో సరికొత్త సంచలనాలు నమోదు చేస్తుంది.ఒక పార్టీ అధికారంలోకి రావాలంటే జనాలు ఓట్లు వేయాలి.. ప్రత్యర్థి పార్టీకి మించి ఓట్లు వస్తేనే అధికారాన్ని దక్కించుకోవడానికి సాధ్యమవుతుంది. అలాకాకుండా కేవలం సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను చూసి అధికారంలోకి వస్తామనుకుంటే అంతకు మించిన భ్రమ ఇంకొకటి ఉండదు. సోషల్ మీడియా ప్రామాణికమైతే ఇన్స్టాగ్రామ్ లో విరాట్ కోహ్లీకి 100 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. అలాంటప్పుడు ఆయన మన దేశానికి ప్రధానమంత్రి కావాలి కదా..కొంతమంది ఏదో ఆగ్రహంలో పెట్టిన కాక్రోచ్ జనతా పార్టీ.. ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఏకంగా బిజెపి పార్టీకి మించిన ఫాలోవర్స్ ను సంపాదించుకొని కలకలం రేపుతుంది. దీనిని చాలామంది జనరేషన్ జెడ్ తరంలో రగిలిన ఉద్యమం అని పిలుస్తున్నారు. ఇది సార్వత్రిక ఎన్నికల్లో పెను మార్పుకు నాంది పలుకుతుందని జోస్యం చెబుతున్నారు. సాధారణంగా ఇటువంటి సంచలన విషయాలు తెరపైకి వచ్చినప్పుడు.. కొంతమంది స్వయం ప్రకటిత మేధావులు రకరకాలు వ్యాఖ్యలు చేస్తూ ఉంటారు. ఇలాంటివారు కొద్ది రోజులు మీడియాలో హల్చల్ చేస్తారు. ఆ తర్వాత జనం మర్చిపోతారుమనదేశంలో ప్రజాస్వామ్యానికి ఒక విలువ ఉంది. దానికంటూ బలమైన నిర్మాణం ఉంది. అధికారంలో ఉన్న పార్టీ తప్పు చేస్తే.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి అధికారాన్ని కట్టబెడతారు. ఒకవేళ రెండు పార్టీలు ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకోకపోతే.. మూడో పార్టీకి అధికారాన్ని దక్కేలా చేస్తారు. అంతేతప్ప సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ఆధారంగా అధికారాన్ని కట్టబెట్టరు.. తాత్కాలిక ఆవేశాలు వేరు.. దీర్ఘకాలిక ప్రణాళికలు వేరు. రెండు కూడా ఒకే విధంగా ఎప్పుడూ ఉండవు. ఇక కాక్రోచ్ జనతా పార్టీ విషయంలో పాకిస్తాన్ హస్తము ఉందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది.. ఎప్పుడైతే ఈ పార్టీకి ఇన్స్టాగ్రామ్ లో విపరీతమైన ఫాలోవర్స్ నమోదయ్యారో.. అప్పుడే కొంతమంది దీని వెనక ఏదో జరుగుతోందని అనుకున్నారు. దానికి తగ్గట్టుగానే పరిశోధన మొదలుపెట్టారు. చివరికి అసలు నిజాన్ని బయటపెట్టారు.కాక్రోచ్ జనతా పార్టీని అనుసరిస్తున్న ఫాలోవర్స్ లో పాకిస్తాన్ నుంచి 49 శాతం, అమెరికా నుంచి 14 శాతం, బంగ్లాదేశ్ నుంచి 14%, ఇండియా నుంచి తొమ్మిది శాతం, యూకే, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, ఇతరులు మూడు శాతం, యూఏఈ నుంచి రెండు శాతం అనుసరిస్తున్నారు. దీని వెనక కుట్ర కోణం ఉందని.. అందువల్లే ఓవర్ నైట్ లో కాక్రోచ్ జనతా పార్టీకి ఈ స్థాయిలో ఫాలోవర్స్ ఉన్నారని సోషల్ మీడియాలో బిజెపి అనుకూల వ్యక్తులు వ్యాఖ్యానిస్తున్నారు.దేశంలో నిరుద్యోగ యువతను ఉద్దేశించి 'నిరుద్యోగ బొద్దింకలు' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా తాజా గా 'ఎక్స్' వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పుట్టికొచ్చింది. ఈ నెల 16న 'ఆప్' మాజీ రాజకీయ వ్యూహకర్త అభిజీత్ దిప్కే వ్యంగ్యపూరితంగా ఆ ఖాతాను ప్రారంభించారు. ఖాతా ప్రారంభమైన రెండు రోజు ల్లోనే, దేశవ్యాప్తంగా లక్షల మంది యువ త ఖాతాను ఫాలో అయ్యారు.ముఖ్యంగా ఖాతాకు 'జెన్‌జెడ్' మద్దతు అనూహ్యంగా పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో నిఘావర్గాలు ఆ ఖాతాను తొలగించాయి. మై భీ కాక్రోచ్ (నేను కూడా బొద్దికనే) అనే నినాదంతో కాక్రోచ్ జనతా పార్టీ ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. యువత ఎదుర్కొంటున్న సమస్యలను వ్యంగ్యంగా, హాస్యంగా ప్రస్తావిస్తూ ఈ పార్టీ లక్షలాది మందిని ఆకర్షిస్తోంది. కొద్దిరోజుల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పేజీ ఏకంగా 12.7 మిలియన్ల పైగా ఫాలోవర్లను సంపాదించుకుని ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారింది. యూట్యూబ్ సెన్సేషన్, బీజేపీ విధానాలను విమర్శించే ధ్రువ్ రాఠీ కూడా తాను ఆ పార్టీలో చేరతానంటూ ప్రకటించారు.వార్తా సేవలుకాక్రోచ్ జనతా పార్టీని స్థాపించింది అభిజీత్ దీప్కే. దీంతో ఎవరీ అభిజీత్ దీప్కే అని నెటిజన్లు వెతుకుతున్నారు. అభిజీత్ మహారాష్ట్రంలోని ఛత్రపతి శంభాజీ నగర్ కు చెందిన వ్యక్తి. అతను పూణెలో జర్నలిజం చదివాడు. ఆ తరువాత ఇంట్లోనే పోస్ట్ గ్రాడ్యుయేషన్ కు ప్రిపేరయ్యాడు. బోస్టన్ యూనివర్శిటీలో పబ్లిక్ రిలేషన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేయడానికి అమెరికా వెళ్లాడు. 2020 నుంచి 2022 వరకు ఆమ్ ఆద్మీ పార్టీ సోషల్ మీడియా సిబ్బందిలో ఉద్యోగిగా పనిచేశాడు. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రచారం కోసం వైరల్ మీమ్ ఆధారిత కంటెంట్ ను రూపొందించడంలో కీలక భూమిక పోషించినట్లు తెలిసింది. కాక్రోచ్ జనతా పార్టీని ఏర్పాటు చేసి.. ఆ పార్టీ కోసం ఒక వెబ్ సైట్ తోపాటు ఇన్ స్టాగ్రామ్, ట్విటర్ వంటి సోషల్ మీడియా ఖాతాలను సైతం ఏర్పాటు చేశాడు. ఇందులో దీప్కే పెట్టిన మొదటి పోస్టు 'బయట ఉన్న 'బొద్దింకలు' అందరి కోసం ఒక కొత్త వేదికను ప్రారంభిస్తున్నాను. నిరుద్యోగులు, సోమరులు, నిరంతరం ఆన్‌లైన్‌లో ఉండేవారందరూ ఈ పార్టీలో చేరేందుకు అర్హులు' అని సదరు పోస్టులో పేర్కొన్నాడు'. అంతటితో ఆగలేదు.. అదే రోజు పార్టీ వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు. ఈ జెన్-జెడ్ ఉద్యమం నేపాల్ లేదంటే బంగ్లాదేశ్‌లో జరిగినట్లుగా మారుతుందా అని చాలా మంది పాత్రికేయులు నన్ను అడుగుతున్నారు. నేను ఈ విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. అటువంటి పోలికలు చేస్తూ భారతదేశంలోని జెన్-జెడ్‌ను అవమానించవద్దు. వారిని తక్కువ అంచనా వేయవద్దు. చాలా మంది అనుకున్నదానికంటే ఈ దేశ యువత చాలా పరిణతి, అవగాహన, రాజకీయ చైతన్యం కలిగి ఉన్నారు. వారు తమ రాజ్యాంగ హక్కులను అర్థం చేసుకున్నారు. శాంతియుత, ప్రజాస్వామ్య మార్గాల ద్వారా తమ అసమ్మతిని వ్యక్తం చేస్తారు. దయచేసి, వారిని కించపరచవద్దు. ఈ యువతలో చాలా మంది ప్రస్తుతం ప్రభుత్వాన్ని నడుపుతున్న వారి కంటే చాలా ఎక్కువ విద్యావంతులు, విషయ పరిజ్ఞానం కలవారు ఉన్నారంటూ అభిజీత్ దీప్కే పేర్కొన్నాడు. మహిళలకు రాజకీయాల్లో, క్యాబినెట్‌లో 50 శాతం ప్రాతినిధ్యం కల్పించాలి. పార్టీలు మారే (ఫిరాయించే) ప్రజాప్రతినిధులపై 20 ఏళ్ల పాటు పోటీ చేయడానికి వీలు లేకుండా నిషేధం విధించాలి. మెయిన్‌స్ట్రీమ్ మీడియా యాంకర్ల బ్యాంక్ ఖాతాలను, వారి వెనుక ఉన్న కార్పొరేట్ శక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.ఎన్నికల ముందు ఓటర్ల జాబితా నుండి అర్హులైన ఓటర్లను తొలగిస్తే.. అందుకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ముఖ్యంగా పరీక్షల్లో జరిగే మోసాలు, పేపర్ లీకేజీలపై గట్టిగా గళం విప్పాలి.. కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారిన ఈ 'కాక్‌రోచ్ జనతా పార్టీ' రానున్న భవిష్యత్తులో నిజమైన రాజకీయ పార్టీగా అవతరిస్తుందని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అయితే ఏది ఎలా ఉన్నా.. ప్రస్తుతం యువతరం తమ నిరసనను డిజిటల్ రూపంలో వ్యక్తం చేయడానికి ఈ కాక్‌రోచ్ జనతా పార్టీ ఒక సరికొత్త వేదికగా నిలిచింది.

### మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా సిఈఐఆర్ అప్లికేషన్

# సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### - జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 117 మొబైల్ ఫోన్లను (సుమారు 23 లక్షలవిలువ గల) బాధితులకు అందజేత









జగిత్యాల్ ప్రతినిధి మే 23 (ప్రజాకలం)

సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరి గురైన 117 మొబైల్ ఫోన్లను ( సుమారు 23 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి www.ceir.gov.in వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక రిజర్వుడు ఎస్సై, హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు.సి ఈ ఐ ఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1838 ( 3,67,60,000 లక్షల విలువగల ) ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందనిఅన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ ఎం ఈ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సి ఈ ఐ ఆర్ టీం ను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు.

**సైబర్ మోసాలపైప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ గారికి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.

**తండ్రి కానుకగా ఇచ్చిన మొబైల్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి అందజేత:**

రచన తన తండ్రి పుట్టినరోజు కానుకగా ఇచ్చిన మొబైల్ ఫోన్‌ను అనుకోకుండా పోగొట్టుకుంది. ఫోన్ కోసం ఎంత వెతికినా దొరకకపోవడంతో ఆమె వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేసింది.ఫిర్యాదుపై వెంటనే స్పందించిన పోలీసులు, మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఐ ఎం ఈ ఐ వివరాలను సేకరించి సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో నమోదు చేశారు. అనంతరం సాంకేతిక ఆధారాల సహాయంతో ట్రాకింగ్ నిర్వహించి ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేశారు.రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితురాలు రచనకు తిరిగి అందజేయగా, తన తండ్రి ప్రేమతో ఇచ్చిన అమూల్యమైన కానుకను తిరిగి పొందడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సహకరించిన పోలీసు అధికారులు, టీంకు రచన కృతజ్ఞతలు తెలిపారు.

**దేవాలయంలో దొంగిలించిన మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితురాలికి అందజేత:**

మంజుల తన కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయానికి వెళ్లిన సమయంలో ఆమె మొబైల్ ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించారు. ఫోన్ కనిపించకపోవడంతో జరిగిన విషయాన్ని గుర్తించిన మంజుల వెంటనే మొబైల్ ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన టీం సాంకేతిక ఆధారాల సహాయంతో మొబైల్ ఫోన్ ట్రాకింగ్ ప్రారంభించింది. అనంతరం ఆ మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేసి బాధితురాలు మంజులకు తిరిగి అందజేశారు.

**రోడ్డు ప్రమాదంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడికి అందజేత :**

వరుణ్ కుమార్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో ఆయన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నారు.అనంతరం బాధితుడు తన మొబైల్ ఫోన్ ఐ ఎం ఈ ఐ నంబర్‌ను సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదుపై స్పందించిన పోలీస్ టీం వెంటనే ట్రాకింగ్ ప్రారంభించి, సాంకేతిక ఆధారాలసహాయంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి రికవరీ చేశారు. అనంతరం ఆ మొబైల్ ఫోన్‌ను బాధితుడు వరుణ్ కుమార్‌కు తిరిగి అందజేశారు. అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ దినేష్,సి ఈ ఐ ఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్, కానిస్టేబుల్ అజర్, అనూష, ప్రశాంత్, పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

### - నిందితుడు వద్ద నుండి రెండు తులాల పుస్తెలతాడు, సెల్ ఫోను స్వాధీనం

### - అభినందించిన జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి

ధర్మపురి, మే 23 : ( ప్రజా కలం ప్రతినిధి )

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు నిందితుడి వద్ద నుండి 2 తులాల పుస్తెల తాడు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు నిందితుడి పై క్రైం నెంబర్ 1)72/2026 య/ సెక్షన్ 304 (2) బీఎన్ఎస్ విచారణ అధికారి ధర్మపురి ఎస్సై జి మహేష్ నేరస్థుని వివరాలు తిప్పని అంజన్న తండ్రి శంకరయ్య వయస్సు 45 సంవ త్సరాలు కులం పెరక వృత్తి కూలీ గ్రామం రాంనగర్ నస్పూర్ కాలనీ మంచిర్యాల జిల్లా నేర ప్రవృత్తి తేది 02.04.2026 రోజున నేరస్తుడు అయిన తిప్పని అంజన్న ధర్మపురి పట్టణంలోని కోనేరు వద్ద మాదాసు గుండమ్మ అనే మహిళ మెడలో ఉన్న సుమారు 2 తులాల పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేయగా బాధితురాలి ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని. నిందితుడిని అరెస్ట్ చేసిన స్థలం తేది 23.05.2026 శనివారం రోజున ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం సమీపం లో వివరాల్లోకి వెళ్తే తేది 02.04.2026 రోజున ధర్మపురి పట్టణంలోని కోనేరు వద్ద మాదాసు గుండమ్మ అనే మహిళ మెడలో ఉన్న సుమారు 2 తులాల పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేయగా కేసు విచారణలో భాగంగా ధర్మపురి పోలీసులు పరిసర ప్రాంతాలలోని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించి అనుమానాస్పద వ్యక్తి ఫోటోలను సోషల్ మీడియా గ్రూపుల ద్వారా ప్రజలకు పంపించి సమాచారం సేక రించారు. ఈ క్రమం లో తేదీ 23.05.2026 శనివారం రోజున ఉదయం సుమారు 10:30 గంటల సమయం లో దేవాలయం సమీపంలో సంచరిస్తున్న నింది తుడిని ధర్మపురి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడి వద్ద నుండి 2 తులాల పుస్తెల తాడును, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనం చేసు కున్నారు. ఈ కేసులో నిందితుడి ని గుర్తించడం లో, పోలీసులకు సమాచారం అందించడం లో సహకరించిన వేముల సంతోష్, అప్పం రాజన్న, చీర్ల నర్సవ్వ లను ధర్మపురి ఎస్సై జి. మహేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై జి. మహేష్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ లో ప్రజల సహకారం ఎంతో కీలకమని అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల పై వెంటనే పోలీసుల కు సమాచారం అందించాలని ఎస్సై కోరారు. ప్రజలు ఇదే విధంగా పోలీసులకు సహకరిస్తే నేరస్తులను త్వరిత గతిన పట్టు కునే అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు. కేసును త్వరగా ఛేదించిన ధర్మపురి సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి, ధర్మపురి ఎస్సై జి.మహేష్, ధర్మపురి పోలీస్ సిబ్బందిని జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి అభినందించారు.




## కొప్పుల ప్రసాద్ ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



వెల్గటూర్, మే 23 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన కొప్పుల ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరీంనగర్ తన వ్యక్తిగత పనిమీద వెళ్ళి తిరుగు ప్రయాణం లో వస్తున్నా క్రమంలో కటికెనపెల్లి ప్రాంతములో వారంరోజుల క్రితం ఈదురు గాలులు విచడంతో ఒక్కసారిగా ఆపక్కనే ఉన్న సన్నపు వైరు గొంతు బాగంలో కొయ్యడం తో సుమరు 30 కుట్లు పడటం జరిగింది. తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న వెల్గటూర్ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, మాజీ పార్టీ అద్యక్షులు చల్లూరి రాంచందర్, సినీయర్ నాయకు లు జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేష్, యాగండ్ల మల్లేష్, మాల్యాల అంజి నాయకులు పాల్గొన్నారు.

## లారీని వెనక నుండి ఢీకొన్న బైకు వ్యక్తి మృతి

### - దొంగతుర్తి ఐకెపి సెంటర్ వద్ద ఎలాంటి సూచికలు లేకుండా రోడ్డుపై నిలిపి లారీ వడ్లు లోడ్ చేస్తుండగా

### -మృతుని కొడుకు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్

ధర్మారం, మే 23 ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మారం మండలం దొంగతుర్తి ఐకెపి సెంటర్ వద్ద రోడ్డు పై తేదీ 23.5.2026 రాత్రి అందాద 8:45 గంటలకు పుట్టపల్లి గ్రామానికి చెందిన నూకల నారాయణ వయస్సు 56 సంవత్సరాలు అను వ్యక్తి తన యొక్క బైక్ పైన ధర్మారం కి వచ్చి పని పూర్తి అయిన తర్వాత తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్య లో దొంగతుర్తి ఐకేపీ సెంటర్ వద్ద ఒక లారీ నెం టీఎస్ 07 యు ఈ 2039 గల దాని డ్రైవర్ అయిన ఎండి అబ్దుల్ గౌస్ పెద్దపల్లి పట్టణానికి చెందిన వ్యక్తి ఎలాంటి సూచికలు లేకుండా రోడ్డు పైన నిలిపి వడ్లు లోడ్ చేస్తూ ఉండగా అట్టి లారీని వెనుక నుంచి నారాయణ గుద్దుకోగా అతడి తలకి తీవ్ర రక్త గాయాలు అయి చనిపోయినాడు అని అతని కొడుకు అయిన నూకల రాజు దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## నాణ్యతతో బైపాస్ పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,మే23:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెద్దకల్వల నుండి అప్పన్నపేట వరకు 12 కిలోమీటర్ల మేర జంగిల్ క్లియరెన్స్ పనులు మొదలయ్యాయని,వాటితో పాటు ప్రస్తుతం మట్టి పోసే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని,పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు.వేసవి తీవ్రత దృష్ట్యా పనులు నిర్వహిస్తున్న కార్మికులకు అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్మికులకు తాగునీరు,విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో ఈ ఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్,సంబంధిత శాఖల అధికారులు,కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ రఘు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 3 (ప్రజాకలం) కోరుట్ల పట్టణానికి చెందిన నాయకులు గొల్లపల్లి నాగరాజు ఇటీవల మాతృవియోగం చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పరామర్శించారు. కోరుట్ల పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి వారి అమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట నాయకులు సుఖేందర్ గౌడ్ తో పాటు పలువురు ఉన్నారు.



## పాలి సెట్ 2026లో మెట్‌పల్లి విద్యార్థినికి రాష్ట్ర ర్యాంక్



మెట్‌పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 23 (ప్రజాకలం) పట్టణానికి చెందిన పెరంబుధురి వేద శ్రీ పాలి సెట్ -2026లో ప్రతిభ కనబరిచింది. యంపిసి, యం బైపీసీ స్ట్రీమ్‌లలో 120 మార్కులకు గాను 117 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 121వ ర్యాంక్ దక్కించుకుంది. వేద శ్రీ, పెరంబుధురి శ్రీధర్ కుమార్తె. మెట్‌పల్లి విద్యార్థిని రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కోచింగ్ సెంటర్ నిర్వాహకులు దేవేందర్ గౌడ్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించినట్లు వేద శ్రీ తెలిపింది. పలువురు విద్యావేత్తలు ఆమెను అభినందించారు.

## ఖానాపూర్ లో గోల్డెన్ బేకరీ, ఫుడ్ కోర్ట్ ప్రారంభించడం గొప్ప విషయం

### - గోల్డెన్ బేకరీ, ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రఘు





మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 23 (ప్రజాకలం) ఖానాపూర్ లాంటి ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం ఇలాంటి బేకరీ షాప్ ప్రారంభించడం గొప్ప విషయమని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. శనివారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో అక్కడి ప్రముఖ వ్యాపారవేత్త శేఖర్ నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీ, కేక్ హౌస్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు పాల్గొన్నారు. ఖానాపూర్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గా ఇన్‌చార్జ్ జాన్సన్ నాయక్ తో కలిసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

## మార్కెట్ వాల్యూ అప్డేషన్ వేగవంతం చేయాలి

### - కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




గద్వాల జిల్లా ప్రతినిధి: మే 23 (ప్రజా కలం న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ గ్రామాలలో మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. హైదరాబాద్ నుండి చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ రెవెన్యూ శాఖ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు అన్ని జిల్లాల కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కెట్ వాల్యూ అప్డేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ వాల్యూ అప్డేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భూభారతి ఐజీఆర్ఎస్ పోర్టల్‌లో ఫామ్ 1, 2, 3, 4లకు సంబంధించిన అప్డేషన్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. జీవో నెంబర్ 44 ప్రకారం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేసి మార్కెట్ వాల్యూ సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. భూ లావాదేవీలు, రిజిస్ట్రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెంపుతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గద్వాలలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూభారతి, ఐజీఆర్ఎస్ అప్డేషన్లను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

## సేవా కార్యక్రమంలో సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం ముందంజ

### -సీనియర్ జర్నలిస్టు పెద్ద ఇస్మాయిల్

గద్వాల జిల్లా ప్రతినిధి: మే 23 (ప్రజా కలం)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సెకండ్ రైల్వే గేటు దగ్గర ఉన్న ఎస్వీఎస్ ఇవెంటాల్ లో జరిగిన సమావేశంలో




సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యుల ముందంజలో ఉన్నారని సీనియర్ జర్నలిస్ట పెద్ద ఇస్మాయిల్ అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఇస్మాయిల్ మాట్లాడుతూ అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల అభాగ్యాలకు, పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం, అనారోగ్యంతో అల్లాడిపోతున్న అభాగ్యులకు భరోసనిస్తూ సోషల్ రెస్పాన్సిబులిటీ టీం సభ్యులు తమ వంతు ఉడుత భక్తితో సాయం చేస్తున్నారని వారికి ఈ సందర్భంగా పాదాభివందనాలని, ఏమి ఆశించకుండా తమదైన శైలిలో జీవితంలో ఏదన్నా చేయాలనే తపనతో సోషల్ రెస్పాన్సిబిలిటీ పుట్టిందని, పదిమందితో ఏర్పడిన సోషల్ రెస్పాన్సిబిలిటీ 150 మంది సభ్యులు వరకు చేరుకొని శనివారం ఎస్వీఎస్ ఈవెంట్లలో జరిగిన ఎనిమిదవ వార్షిక సమావేశం ఏర్పాటు చేసుకొని సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు తాము చేసినటువంటి సహాయము చిన్నదేనని అభాగ్యులకు అది పెద్దగా కనబడుతుందని ఇలాంటివి ఇంకా భవిష్యత్తులో ఎన్నో చేయాలని పెద్ద ఇస్మాయిల్ అన్నారు.

# తల్లాడ కాంగ్రెస్ లో ముదిరిన వర్గ పోరు..

## - పాత కాంగ్రెస్ నేతల పయనం ఎటు..?



తల్లాడ, మే 23 (ప్రజా కలం న్యూస్): గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా అనేక కష్టనష్టాలకు ఓర్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకొచ్చిన నాయకులకు నియోజకవర్గ బాధ్యులు పదవుల విషయంలో, ప్రాధాన్యం ఇవ్వకుండా మొండి చేయి చూపటంతో, టిఆర్ఎస్ పార్టీ నుంచి తనతో పాటు కాంగ్రెస్లో జాయిన్ అయిన నాయకులకు మాత్రమే ప్రాధాన్యం కల్పించడంతో,గత ప్రభుత్వంలో అనేక కేసులు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కష్టకాలంలో ఆదుకున్న నాయకులకు ప్రాధాన్యం లేకుండా చేస్తుండడంతో డాక్టర్ మట్టా దయానంద్ ఒంటెద్దు పోకడలతో, కాంగ్రెస్ పార్టీకే కాక కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేస్తుండటంతో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఇటీవల హైదరాబాదులో కాంగ్రెస్ అధిష్టానానికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కిఫిర్యాదు చేయడంతో అధిష్టానం కాంగ్రెస్ పార్టీ పదవులు, నూతన సొసైటీ అధ్యక్షుల నియామకాలను నిలుపుదల చేయడంతో విధి లేక మొక్కుబడిగా సత్తుపల్లిలో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో తల్లాడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పేరిట సభ నిర్వహించి అందులో తనకు అనుకూలమైన కార్యకర్తలతో సీనియర్ కాంగ్రెస్ నాయకులను అసభ్యకరంగా పలు దూషణలు చేయించడంతో , సమావేశంలో వాతావరణం వేడెక్కిఅక్కడి సభ అర్ధాంతరంగా తోపులాట జరిగి ఎక్కువమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనస్థాపం చెంది అక్కడి సభ నుంచి వెళ్లిపోవడం జరిగింది. అయినను దయానంద్ ప్రవర్తనలో మార్పు రాకపోగా పక్షపాత ధోరణితో, వర్గ రాజకీయాలకు తావిచ్చి, కక్ష సాధింపు ధోరణితో ప్రవర్తిస్తుండటంతో విసిగి వేసారిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు నేడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాపా అప్పయ్య ఇంటి వద్ద పాత తరం కాంగ్రెస్ నాయకులు అందరూ మండల పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన సమావేశమై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయాలను గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలీదు కోటేశ్వరరావు, తూము వీరభద్రరావు, సొసైటీ చైర్మన్ గంగాదేవిపాడు, నారా పోగు వెంకట్ ,ఎక్స్ సర్పంచ్, ఎర్రమల రామ్మోహన్ రెడ్డి ,సర్పంచ్ ముద్దునూరు, కిరణ్ కుమార్ కటికి. సర్పంచ్ మల్లారం, దమ్మలపాటి ప్రకాష్ రావు, మువ్వ రోశయ్య, అడపా అనిల్ యూత్ కాంగ్రెస్ నాయకులు, గుజ్జర్లపూడి చింటూ వైస్ ప్రెసిడెంట్ మంగాపురం, చిత్తలూరి రమేష్ ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్, గోగుల రాఘవ బిసి సెల్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ , ధర్మ సోత్ దశరద్ నాయక్ లు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఆదుకొన్న పాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ,వర్గ విభేదాల వల్ల ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అనేక పంచాయతీలను కోల్పోవడం జరిగిందని, దీనికి కారణం నాయకుల ఒంటెద్దు పోకడలు కారణమని కనీసం రాబోయే ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికలలో అందరూ సమన్వయంతో కృషిచేసి ముందుకు పోవాలని ముక్త కంఠంతో కోరినారు.

లేకపోతే తమ దారి తాము చూసుకుంటామని గ్రామస్థాయి నాయకులకు కనీస గుర్తింపు లేకపోవడం, అభివృద్ధి పనులకు సైతం ఆహ్వానించకుండా శుభకార్యాల విషయంలో కూడా రాజకీయాలు చూపిస్తూ అసలైన కార్యకర్తలను విస్మరిస్తూ ఇప్పటికైనా గ్రూప్ రాజకీయాలు లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలని కోరినారు. ఇప్పటికైనా మేల్కొని ఏకపక్ష ధోరణి విడనాడి సమర్థులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవుల్లో వివిధ నామినేటెడ్ పార్టీ పదవుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా కోరుతూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలంలోని అన్ని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత నైపుణ్యాలు పెంచుకుని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు

నిర్మల్ మే23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లా లోని యువత నైపుణ్యాలు పెంచుకుని అవకాశాలు అందిపుచ్చుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శనివారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగ సాధనపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యాలను పెంపొందించుకుని, లభించే ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన 40 మంది అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నియామక ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జాతీయ స్థాయి యువ దినోత్సవాల్లో పాల్గొన్న




'పాటె మా ప్రాణం' సంగీత అకాడమీ కళాకారులను, జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. చిత్రలేఖనం, ఉపన్యాస పోటీల విజేతలకు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చాటిన చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడీ నరసింహారెడ్డి, ఐటీఐ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు టి యు డబ్ల్యూ జె- ఐ జె యు' ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు సన్మానం



నిర్మల్ మే23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఇటీవల బదిలీపై వెళ్తున్న జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కి తెలంగాణ నూతన జర్నలిస్టుల యూనియన్ (టి యు డబ్ల్యూ జె- ఐ జె యు) నాయకులు ఘన వీడ్కోలు పలికారు. నిర్మల్ పట్టణంలోని ఏ ఎన్ రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఆయననుశాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాకు అందించిన విశేష సేవలను జర్నలిస్టులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆయన తన పదవీ కాలంలో జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ఎంతో అంకితభావంతో పనిచేశారని యూనియన్ నాయకులు కొనియాడారు. ముఖ్యంగా మీడియా ప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆయన ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో స్పందించేవారని, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులకు ఎంతో సహకారం అందించారని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నూతన ప్రాంతంలోనూ తన విలక్షణమైన శైలితో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె- ఐ జె యు జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాండ్ల రాజశేఖర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మల అశోక్, సంయుక్త కార్యదర్శి సట్ల హనుమన్లు వీరితో పాటు జిల్లా సభ్యులు సిండే మహేష్, రవికుమార్, డీఎస్ మధు, గంగాధర్, నరసయ్య, శ్రీనివాస్, మహేష్ కుమార్, రవికుమార్, భోజన్న, సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## జొన్న పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపడతాం:

### - జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ మే23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జొన్న పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపడుతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

శనివారం బైంసా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, జొన్న పంట కొనుగోలు ప్రక్రియపై, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జొన్న, మొక్కజొన్న పంట కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేస్తామని అన్నారు. పంట అమ్మకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని వివరించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పూర్తి చేసిన మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ, ఇంకా కొనుగోలు చేయాల్సిన మొక్కజొన్న పంట వివరాలను వివరించారు. ఎక్కడ కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. సరిపడినంత మంది హమాలీలు, లారీల ద్వారా కొనుగోలు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



మాట్లాడుతూ, పంటల అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన పంటల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరిపడినన్ని లారీలు, హమాలీలతో ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. అధికారులు అంతా క్షేత్రస్థాయిలో పంటల కొనుగోలు విషయంలో పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. భైంసా డివిజన్ మండలాల వారిగా పంటల కొనుగోలు వివరాలను తహసిల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పటేల్, భైంసా డివిజన్ తహసిల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు: తాండ్రపాడు సుధాకర్ గౌడ్



గద్వాల జిల్లా ప్రతినిధి మే 23 ( ప్రజా కలం న్యూస్)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం తాండ్రపాడు గ్రామానికి చెందిన సుధాకర్ గౌడ్, సుదీర్ఘ కాలంగా రోడ్డుకు సంబంధించి ఏవైనా గుంతలు ఏర్పడిన నిరంతరం వాటిని పూడ్చుతూ..ప్రజల సేవలో తన వంతు బాధ్యతను పూర్తి చేస్తున్నాడు. తాండ్రపాడు గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఎన్నుకున్నా...సేవ చేయడంలో తనకు సంతృప్తినిస్తుందని ఈ సందర్భంగా సుధాకర్ గౌడ్ తెలియజేశారు.

## ఎలికట్ట శ్రీ భవానీ మాత ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా చాకలి చెంద్రయ్య ప్రమాణ స్వీకారం

### - చైర్మన్ చెంద్రయ్య ను సన్మానించిన నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్



నందిగామ మే 23 (ప్రజా కలం): ప్రతినిధి ఎలికట్ట గ్రామ శివారులో వెలసిన శ్రీ భవానీ మాత దేవాలయ నూతన దేవాలయ కమిటీ మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై నూతన కమిటీ సభ్యుల చేత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చాకలి చెంద్రయ్య మరియు కమిటీ సభ్యులందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కలిసి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమ్ము కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహ,టైలర్ కృష్ణ, చించెట్టి కృష్ణ గౌడ్, బంట్రపు జంగయ్య గౌడ్, బొమ్మగల్ల నరసింహ, యరగారి రమేష్, బొమ్మగల్ల లింగం,తడుకల జగ్గయ్య,బొర్ర ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శివ రామకృష్ణ ను పరామర్శించిన టి యు డబ్ల్యు జే ప్రతినిధులు

నిర్మల్ మే23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి) రమేష్ రెడ్డి మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శివ రామకృష్ణ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టి యు డబ్ల్యు జే- ఐ జి యు) నాయకులు పరామర్శించారు. హాస్పిటల్‌కు వెళ్లిన యూనియన్ ప్రతినిధులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలను వైద్యులతో మాట్లాడి తెలుసుకుంటూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ యోగేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మల అశోక్, సంయుక్త కార్యదర్శి సట్ల హనుమన్లు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్, సాయిరాజ్ గౌడ్, గంగాధర్, గంగారం తదితరులు శివ రామరాజును పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా తనను పరామర్శించడానికి వచ్చిన యూనియన్ నాయకులకు శివ రామరాజు కృతజ్ఞతలు తెలిపారు.



## మృతురాలి భౌతికాయానికి నివాళులర్పించిన దళిత సంఘాల నాయకులు



( వరంగల్/ పర్వతగిరి ) మే 23, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండలంలోని దౌలత్ నగర్ గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, మండల యూత్ నాయకులు బర్ల రాజశేఖర్ తల్లి బర్ల రామలక్ష్మి మరణించగా మృతదేహానికి నివాళులు అర్పించిన దళిత సంఘాల నాయకులు బోట్ల కిట్టయ్య, జంగిలి బాబు, చిన్నపాక శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మాదాసి సుధాకర్, మాసాని వెంకట్, బోట్ల మధు, బోట్ల భాస్కర్, పిట్టల రాజు, కందికట్ల ప్రవీణ్, గోగుల బాబు, రాపాక మధు, బర్ల హరీష్, రాపాక రాజశేఖర్, దబ్బెట నరేష్, యాసరపు సురేష్, పసుల శ్రీనివాస్, నరకుడు రవీందర్, బోట్ల కనకరాజు, బోట్ల చిన్న వెంకన్న, చిన్నపెల్లి శ్రీనివాస్, గాడిపెల్లి చేరాలు, మునిగే కుమారస్వామి, బొట్ల శ్రీనివాస్, చిన్నపాక శ్రీకాంత్, దబ్బెటి యాలాద్రి, మునిగ శ్రీకాంత్, రాపాక ప్రభాకర్, జీడి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బర్ల రాజశేఖర్ ను పరామర్శించిన ఫ్యాక్స్ చైర్మన్ మనోజ్ గౌడ్.



( వరంగల్/ పర్వతగిరి) మే 23, ప్రజాకలం ప్రతినిధి.

మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బర్ల రాజశేఖర్ తల్లి మరణించగా మృత దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనోధైర్యానిచ్చిన పర్వతగిరి ఫ్యాక్స్ చైర్మన్ యం. మనోజ్ గౌడ్. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ లు కాట్రోజు రాజు, మాడుగుల రాజు, మాజీ మండల పార్టీ ఉప అధ్యక్షులు చింతల శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, పిండి వెంకన్న, గడ్డల రాజు, బర్ల హరీష్, బోట్ల మధు, రాపాక రాజశేఖర్, దబ్బెట నరేష్, మహేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుల పరామర్శ



మల్లూర్, మే 23 (ప్రజాకలం ప్రతినిధి. మండలంలోని పెద్దతండ్ర పంచాయతీ పరిధిలోని గాదంపల్లి గ్రామానికి చెందిన నారా కృష్ణ ఇటీవల మరణించగా, శనివారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బందారి నర్సింగం, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు బియ్యని శ్రీవాణి కుమార్, తాటికొండ కేశవచారి, జంబోజు సంధ్యరాణి రవీందర్, మాజీ సర్పంచ్ రాజునాయక్, వెంద్రునాయక్, యూత్ ఉపాధ్యక్షుడు అద్దూరి శివ, కొండికొప్పుల వెంకటస్వామి, నారా సతీష్, నారా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మడత సుభద్ర మృతికి సంతాపం తెలిపిన నరుకుడు వెంకటయ్య

-కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

-పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఎ ఎమ్ సి చైర్మన్, ప్రజాప్రతినిధులు

మె 23 ప్రజాకలం ప్రతినిధి:(వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లె గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మడత ప్రశాంత్ గౌడ్ తల్లి మడత సుభద్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతురాలి మరణవార్త తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వెంకట్రావుపల్లె సర్పంచ్ కుల్ల పావని యకాంతం, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు పోషాల వెంకన్న గౌడ్ మృతురాలి నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మడత సుభద్ర మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. వలి పాషా, బతిని రాజాబాబు, రావుల శ్రీకాంత్ తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలి

### - ఆరోగ్య సూచికల్లో వరంగల్ జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు

మే 23 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్)

ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య లక్ష్యాలను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు వైద్యాధికారులకు సూచించారు. ఆయన అధ్యక్షతన వరంగల్‌లోని ఐఎంఏ సమావేశ మందిరంలో వైద్యాధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో వరంగల్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపాలంటే ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా టీబీ ముక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో ఎక్స్‌రే శిబిరాలు నిర్వహించి క్షయ వ్యాధి నియంత్రణలో ముందంజలో నిలవాలని సూచించారు.మాతా శిశు ఆరోగ్య కార్యక్రమం కింద గర్భిణులను సకాలంలో గుర్తించి నమోదు చేయడం, వారికి అవసరమైన వైద్య సేవలు అందించడం, జాతీయ వ్యాధి నిరోధక కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ మరణాలు సంభవించకుండా గ్రామాలు, పని ప్రదేశాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ నవజాత శిశువుల నుంచి 16 ఏళ్ల వయస్సు వరకు ఉన్న పిల్లలు, గర్భిణులకు అందించాల్సిన టీకాలను పూర్తిస్థాయిలో అందించాలని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన



హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమ లక్ష్యాలను కూడా శాతం వందకు చేరవేయాలని సూచించారు.

ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తాదర్ అహ్మద్ మాట్లాడుతూ సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నివారణకు లక్ష్య జనాభాను స్క్రీనింగ్ చేసి, గుర్తించిన రోగులకు తక్షణ చికిత్స అందించడంతో పాటు వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు.క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ్ జోషి మాట్లాడుతూ అధిక ప్రమాద గ్రామాల్లో క్షయ వ్యాధి స్క్రీనింగ్‌ను వేగవంతం చేసి, రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించాలని కోరారు. మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ గర్భిణుల నమోదు, వైద్య పర్యవేక్షణ, సాధారణ ప్రసవాల ప్రోత్సాహంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

జిల్లా మలేరియా అధికారి రజిని మాట్లాడుతూ మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నియంత్రణ చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు.

సమావేశంలో వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్‌తో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అనలిస్ట్ లు మితిమీరుతున్నారా...

గుంటూరు : ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మరో మంత్రి నాదెండ్ల మనోహర్ కలిశారు. రాజకీయ పరమైన అంశాలు.. అభివృద్ధి పరమైన అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయి. సుమారు 25 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జరిగింది ఒకటైతే.. బయటికి వచ్చింది మరొకటి. ముఖ్యంగా ప్రముఖ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ వీరి భేటీ పై తనదైన వ్యాఖ్యానం చేశారు.జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయాలని పవన్ కళ్యాణ్ ప్రతిపాదించినట్టు.. దానికి అమిత్ షా ఒప్పుకోన్నట్టు.. పైగా జగన్మోహన్ రెడ్డిని లాంగ్ టర్మ్ పొలిటికల్ ఫ్రెండ్ అని అమిత్ షా వ్యాఖ్యానించినట్టు నాగేశ్వర్ చెప్పుకొచ్చారు.. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలను వైసిపి విపరీతంగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. నిన్నటి నుంచి అటు మీడియాలో.. ఇటు సోషల్ మీడియాలో దీని గురించి విపరీతమైన చర్చలు నడుపు తోంది.. జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో సింపతిని కలగజేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అంతేకాదు నిన్న నాగేశ్వర్ వ్యాఖ్యలు చేయడం.. ఈరోజు జగన్ విలేకరుల సమావేశంలో మాట్లాడటం.. పైగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానికి ముందు కొద్దిరోజుల క్రితం చంద్రబాబు ఆగ్రహంగా మాట్లాడారని.. ఆ తర్వాత వైఎస్ కన్నుమూశారని.. జగన్ మాట్లాడారు.. దీంతో ఏపీ రాజకీయాలలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి..నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జనసేన నాయకులు సోషల్ మీడియాలో.. మీడియాలో తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు.. ప్రొఫెసర్ నాగేశ్వర్ అమ్ముడుపోయారని.. ఊహాజనితమైన విషయాలను చెబుతున్నారని.. తద్వారా ప్రజలలో అశాంతి కలిగించేందుకు కుట్ర పన్నుతున్నారని జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే నాగేశ్వర్, ఆయన మాట్లాడిన మాటలను టెలికాస్ట్ చేసిన ఛానల్ మీద పోలీసులకు జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లాలోని ఇంద్ర పాలెం పోలీస్ స్టేషన్లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ మీద చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని నాగేశ్వర్ కు సూచించారు. మరోవైపు నాగేశ్వర్ మీద ఫిర్యాదు దాఖలైన నేపథ్యంలో.. పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది..నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యల పట్ల అన్ని వర్గాల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది. ఎందుకంటే రాజకీయంగా జరిగిన భేటీలో చర్చకు రాని విషయాలను ప్రస్తావించడం నాగేశ్వర్ లాంటి వ్యక్తులకు సరికాదని జనసేన నాయకులు అంటున్నారు.. మరోవైపు కూటమి ప్రభుత్వం నాగేశ్వర్ పై చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో మంత్రి వర్గ విస్త'రణం'



హైదరాబాద్ : మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన..ఈ ఊహాగానాలు..సెంట్రల్ టు స్టేట్ వరకు పొలిటికల్ ఇంట్రెస్టింగ్‌గా మారాయి. తెలంగాణ క్యాబినెట్ విస్తరణపై ఎప్పటికప్పుడు కొత్త అప్ డేట్ వస్తూనే ఉంది. చివరకు ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ముహూర్తం ఫిక్స్ చేశారని..జూన్ ఫస్ట్ వీక్‌లో క్యాబినెట్ షఫ్లింగ్, ఎక్స్‌ప్యాన్షన్ ఉంటుందని బలమైన టాక్ వినిపిస్తోంది. సేమ్ టైమ్ అటు సెంట్రల్ క్యాబినెట్ షఫ్లింగ్ కూడా పక్కా అంటున్నారు. దీంతో ఇటు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలకు..కేంద్రంలో పవర్‌లో ఉన్న బీజేపీ నేతలకు కుర్చీ టెన్షన్ పట్టుకుందట.రెండు పార్టీలలో ఇదే అంశంపై చర్చ జరుగుతోంది. ఇంతలోనే కేంద్ర క్యాబినెట్ భేటీ జరిగింది. ఇక 23న తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఉన్న నేపథ్యంలో ఇదే వారికి చివరి సమావేశం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. కేంద్ర క్యాబినెట్‌లో ఊస్టింగ్ ఎవరికి? కొత్తగా ఛాన్స్ దక్కెదెవరికి? తెలంగాణ క్యాబినెట్ ప్రక్షాళనలో పదవి పోయేదెవరిది? అమాత్య యోగం ఎవరిని వరించబోతోందనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదనే టాక్ ఎప్పటినుంచో వినిపిస్తోంది. మరికొందరి శాఖల మార్పులు ఉంటాయనే చర్చ ఉంది. సామాజిక సమీకరణాల ఆధారంగా..పనితీరు ఆధారంగా ఇద్దరు, ముగ్గురు మంత్రులను పక్కన పెట్టే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను రీప్లేస్ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక క్యాబినెట్‌లో ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు బెర్తులను కూడా భర్తీ చేసే ఛాన్స్ ఉందట. మొత్తంగా ఐదు మంత్రి పదవుల భర్తీ జరగనుందనేది కాంగ్రెస్ నేతల అంచనా. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఆది శ్రీనివాస్, రామచంద్రునాయక్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు బీర్ల అయిలయ్య, సుదర్శన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, విజయశాంతి పేర్లు మంత్రివర్గ రేసులో బలంగా వినిపిస్తున్నాయి.ఇక కేంద్ర క్యాబినెట్‌లో తెలంగాణ నుంచి క్యాబినెట్ ర్యాంక్‌తో జి.కిషన్ రెడ్డి, సహాయశాఖ మంత్రిగా బండి సంజయ్ ఉన్నారు. జాతీయ ప్రయోజనాలు.. రాష్ట్రంలోని పార్టీ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్రమంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేస్తారనే టాక్ బలంగా వినిపిస్తోంది. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ని పార్టీకి పని చేసేలా చేసి.. వారి స్థానాల్లో కొత్త వారికి అవకాశాలు ఇస్తారని కమలం పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. అయితే కిషన్‌రెడ్డి, సంజయ్‌ని తప్పిస్తే..వారి స్థానంలో..అదే సామాజికవర్గానికి చెందిన నేతలకు చోటు కల్పిస్తారని అంటున్నారు. కిషన్ రెడ్డి ప్లేస్‌లో డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డిల పేర్లు బలంగా విన్పిస్తున్నాయి.కిషన్ రెడ్డి బెర్తుకు ఢోకా ఉండకపోవచ్చని..ఆ మేరకు ఆయనకు క్లారిటీ ఇచ్చారనే టాక్ కూడా నడుస్తోంది. ఇక బండి సంజయ్ ప్లేస్‌లో ధర్మపురి అరవింద్ లేదా ఈటల రాజేందర్‌కు ఛాన్స్ దక్కొచ్చన్న ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవి దక్కకపోవడంతో.. తనకు కేంద్రమంత్రి పదవి ఇస్తారని ఈటల బలంగా నమ్ముతున్నారట. ఏదేమైనా..గురువారం జరిగిన కేంద్ర క్యాబినెట్ భేటీ..23న జరిగే రాష్ట్రమంత్రి వర్గ సమావేశం..ఎవరెవరికి ఆఖరి క్యాబినెట్ భేటీ కాబోతోందో చూడాలి.

# మోడీ దెబ్బకు పార్లే మెలోడీ ఎక్కడికో వెళ్లిపోయింది..

హైదరాబాద్ : అప్పట్లో నరేంద్ర మోడీ అండమాన్ నికోబార్ ఐలాండ్స్ కి వెళ్లారు. దేశ ప్రజలకు ఒక పిలుపునిచ్చారు.. విహారయాత్రలకు విదేశాలకు వెళ్లకూడదని.. మనదేశంలో ఉన్న ఇటువంటి ప్రాంతాలను సందర్శించాలని.. అప్పుడు పర్యాటకంగా దేశానికి ఆదాయం లభిస్తుందని.. స్థానికంగా ఉన్న వ్యక్తులకు ఉపాధి కలుగుతుందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ఆ మాట చెప్పడమే ఆలస్యం.. ఒక్కసారిగా అండమాన్ నికోబార్ ఐలాండ్స్ కు పర్యాటకులు పెరిగిపోయారు. ఇదే సమయంలో మాల్దీవులు ప్రాంతానికి వెళ్లే పర్యటకుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. చివరికి ఆ దేశంలో ఆర్థికంగా సమస్యలు, రాజకీయంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి. చివరికి మాల్దీవులు ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది.ఇప్పుడు నరేంద్ర మోడీ మరో సంచలనానికి నాంది పలికారు. ఇటలీలో ప్రకటిం చిన నరేంద్ర మోడీ.. ఆ దేశ ప్రధాని జార్జియా మెలోని కి అపురూపమైన కానుక ఇచ్చారు. ఆ కానుక పేరు మెలోడీ చాక్లెట్లు. దీంతో మెలోడీ చాక్లెట్లు మీడియాలో.. సోషల్ మీడియాలో విపరీతమైన సర్కులేషన్ లో ఉంది. మెలోని, మోడీ కలిసి మెలోడీ చాక్లెట్లను ఇచ్చుకుంటూ ఫోటోలకు ఫోజులిచ్చారు. దీంతో మెలోడీ బ్రాండ్ విలువ పెరిగిపోయిం ది.సాధారణంగా మెలోడీ చాక్లెట్లను పార్లే కంపెనీ తయారుచేస్తోందని అందరూ అనుకుంటున్నారు. ఈ చాక్లెట్లకు పార్లే కంపెనీకి ఎటువంటి సంబంధం లేదు.

### వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను

# వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నిర్మల్ మే23 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు కొనుగోలు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం వివరాలను సమీక్షించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధాన్యం తరలింపునకు అనుగుణంగా లారీలను సమకూర్చుకోవాలన్నారు. తగినంత మంది హమాలీల ద్వారా తూకం, ధాన్యం లోడింగ్ ప్రక్రియ పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తగిన వసతులు ఉండాలన్నారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియ పై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, డిఆర్డిఓ విజయలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షునిగా భూక్య శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షుడిగా కొమ్ము రమేష్



( వరంగల్/పర్వతగిరి) మే 23, ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏవి తండాకు చెందిన ఉప సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్‌ను జిల్లా ఉప సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షునిగా, రావూరు గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కొమ్ము రమేష్‌ను జిల్లా ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు బోట్ల కార్తీక్ తెలిపారు. రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భూక్య శ్రీనివాస్ నాయక్, కొమ్ము రమేష్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందుండి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు మృతి



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 23 (ప్రజాకలం) పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు మహమ్మద్ రజియుద్దీన్ (44 ) నిన్న రాత్రి తెల్లవారుజామున నాలుగు గంటలకు గుండెపోటు తో కారణంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం. ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవున్ని ప్రార్థించారు.

# బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

తాడేపల్లి : ఏపీలో ప్రజలు తమ అభిప్రాయలు స్వేచ్ఛగా చెప్పే పరిస్థితి లేదు. సోషల్ మీడియాలో ఆధారాలతో సహా పోస్టు చేస్తే నోటీసులు ఇస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. అయన మీడియాతో మాట్లాడారు. జగన్ మాట్లాడుతూ అమరావతి, హెరిటేజ్–ఇందాపూర్ బంధం, మహిళలపై అఘాయిత్యాలపై పోస్టులు పెడితే డిలీట్ చేయాలని నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియా పోస్టులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించి, సోషల్ మీడియా హెడ్ ఆఫీసులకు పంపించి డిలీట్ చేయాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రెండేళ్ల చంద్రబాబు పరిపాలన " బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ "ఇదే చంద్రబాబు రెండేళ్ల పరిపాలన ప్రోగ్రెస్. మావిగన్ అనే పేరు వింటేనే చంద్రబాబు బీపీ పెరిగి గుండె ఆగినంత పని అవుతుంది. మీ మీడియా వాళ్లు కూడా ఎప్పుడైనా మావిగన్ గురించి అడగండి, ఆయన గుండె ఆగకపోతే అదృష్టమని అన్నారు. చంద్రబాబు బావమరిది బాలకృష్ణ గన్తో ఇద్దరిని కాల్చిపడేయలేదా..? ఆ తరువాత సాక్షులు ఉండకూడదని వాచ్మెన్ను బండచితో కొట్టి చంపలేదా..? మరి ఎవరిది గన్ కల్చర్ చంద్రబాబూ అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎవరిది గొడ్డలి పార్టీ..? ఎవరిది గన్ కల్చర్..? చంద్రబాబు అధికారంలో ఉండగానే నా తాత రాజారెడ్డిని చంపేశారు. మా నాన్నను అసెంబ్లీకి ఎలా వస్తావో చూస్తానని చంద్రబాబు అన్న రెండు మూడు రోజులకే హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. మా తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంపై ఇంకా నివృత్తి కాని అంశాలున్నాయి. మా చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య చంద్రబాబు అధికారంలో ఉండగానే జరిగింది. చంపినవాడు దస్తగిరి దర్జాగా కారులో తిరుగుతున్నాడని ఆరోపించారు. జగన్ మంచోడు కాబట్టే మా తాత రాజారెడ్డిని నరికి చంపిన వారు ఈరోజుకు కూడా ప్రశాంతంగా ఉన్నారు. జగన్ చెడ్డవాడు అయ్యి ఉంటే వాళ్లంతా బతికి ఉండేవాళ్లా..? జగన్ నైజం ఎలాంటిది.. జగన్ మనస్తత్వం ఎలాంటిది అనేందుకు నిదర్శనం అది అని అన్నారు. దేశంలో కి.మీ రోడ్డు నిర్మాణానికి రూ.24 కోట్లు, అయితే, అమరావతిలో రోడ్డు నిర్మాణానికి చంద్రబాబు చేస్తున్న రోడ్డు ఖర్చు రూ.53 కోట్లు. విజయవాడ బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్ కి.మీ ఖర్చు రూ.69 కోట్లు. సీడ్ యాక్సిస్ నుంచి చంద్రబాబు నిర్మిస్తున్న ఫ్లైఓవర్కు కి.మీ రూ.189 కోట్లు అని అన్నారు.

## ఒక్క లుక్ తో మాయ చేస్తున్న
# యానిమల్ బ్యూటీ!



యానిమల్ సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి.. తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో అదిరిపోయే గ్రేస్‌తో సమ్మర్ స్టైల్ ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి మధ్య, ఎండ కాంతిలో మెరిసిపోతూ అచ్చమైన భారతీయ నారిలా కట్టిపడేసింది. త్రిప్తి ఎలాంటి హెవీ మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపించడానికి ఇష్టపడుతుంది. ఆమె న్యాచురల్ గ్లో, మెరిసే కళ్ళు, ఆకర్షణీయమైన నవ్వే ఈ ఫోటోల్లో మెయిన్ హైలెట్‌గా నిలిచాయి. ఆ విశేషాలు చూద్దాం. ఈ ఫోటో షూట్ కోసం త్రిప్తి 'దృష్టి & జహాబియా' అనే లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ డిజైన్ చేసిన వైబ్రెంట్ ఎత్నిక్ కో-ఆర్డ్ సెట్ వేసుకుంది. లైమ్ ఎల్లో రంగు స్లీవ్‌లెస్ కుర్తీపై పెద్ద పెద్ద తెల్లటి, గ్రీన్ కలర్ ఫ్లోరల్ డిజైన్లు ఉన్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా లీఫీ ఎమరాల్డ్ గ్రీన్ కలర్ సిల్క్ దుపట్టాను భుజాలపై వేసుకుని రాయల్ లుక్‌లో మెరిసిపోయింది. బ్యాక్‌గ్రౌండ్‌లో పచ్చటి చెట్లు ఉండటం, త్రిప్తి కూడా గ్రీన్ కలర్ కాంబినేషన్ డ్రెస్ వేసుకోవడంతో ఈ ఫోటోలు చాలా కలర్‌ఫుల్‌గా వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే త్రిప్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో "ఈరోజు నా మొక్కలతో ట్వినింగ్ చేస్తున్నా" అంటూ పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ట్రెడిషనల్ లుక్‌ను మరింత ఎలివేట్ చేయడానికి త్రిప్తి సిల్వర్ జుమ్కాలను ఎంచుకుంది. పింక్ కలర్ పూసలు ఉన్న మల్టీ లేయర్ సిల్వర్ జుమ్కాలు, చేతికి సిల్వర్ బ్రాస్‌లెట్, వేలికి పెద్ద రింగ్ పెట్టుకుని క్లాస్ లుక్‌తో మాయ చేసేసింది.ఇక పీచ్ టోన్ మేకప్, లైట్ పింక్ లిప్‌స్టిక్‌తో ఆమె అందం మరింత రెట్టింపైంది. క్రేజీ సినిమాలతో దూసుకుపోతోంది: ప్రస్తుతం త్రిప్తి కెరీర్ ఫుల్ జోష్‌లో సాగుతోంది. రీసెంట్‌గా 'ధడక్ 2', షాహిద్ కపూర్‌తో 'ఓ రోమియో' సినిమాలతో మెప్పించిన ఈ బ్యూటీ.. త్వరలో ఓటీటీలోకి రాబోతోంది. ఇక మాధురీ దీక్షిత్‌తో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మా బెహన్' జూన్ 4 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక తెలుగులో రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. గ్లామర్ షో మాత్రమే కాదు.. ఇలా పద్ధతిగా, సింపుల్‌గా సాంప్రదాయ లుక్‌లో కనిపించినా త్రిప్తి దిమ్రి లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోవాల్సిందే. తన న్యాచురల్ బ్యూటీతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న ఈ 'యానిమల్' బ్యూటీ, రాబోయే రోజుల్లో 'స్పిరిట్' మూవీతో టాలీవుడ్‌ను కూడా ఒక ఊపు ఊపడం ఖాయంగా కనిపిస్తోంది.

# అగ్ర నిర్మాతపై అలిగిన త్రిష?



టాలీవుడ్‌లో తిరుగులేని బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించి.. ప్రస్తుతం దర్శకుడిగా వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు అగ్ర నిర్మాత ఎమ్ఎస్ రాజు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం అగధ త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న ఆయన తన సుదీర్ఘ సినీ ప్రయాణంలోని ఎన్నో ఆసక్తికరమైన జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఒకప్పటి స్టార్ హీరోయిన్ త్రిషతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని.. ఒక సినిమా షూటింగ్ సమయంలో జరిగిన సరదా సంఘటనను తాజాగా గుర్తు చేసుకున్నారు. ఎమ్ఎస్ రాజు నిర్మాణంలో సిద్ధార్థ్– త్రిష కాంబినేషన్‌లో వచ్చిన నువ్వొస్తానంటే నేనొద్దంటానా చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. అయితే ఆ తర్వాత అదే బ్యానర్‌లో సిద్ధార్థ్ హీరోగా ఆట సినిమాను ప్రకటించినప్పుడు అందులో హీరోయిన్‌గా తనను తీసుకోలేదని త్రిష తీవ్రంగా అలిగిందట. ఆ సినిమా కోసం త్రిష ఎమ్ఎస్ రాజుకు ఫోన్ల మీద ఫోన్లు చేసి.. తానే స్వయంగా షూటింగ్‌కు వచ్చేస్తున్నానని కూడా చెప్పిందట. కానీ అప్పటికే ఆ పాత్ర కోసం ఇలియానాను ఎంపిక చేసి షూటింగ్ కూడా ప్రారంభించడంతో ఎమ్ఎస్ రాజు కాస్త ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారు. తాము అప్పటికే రాజమండ్రి గోదావరి నది మధ్యలో బోటుపై షూటింగ్ చేస్తున్నామని.., ఇప్పుడు చిత్రీకరణ ఆపడం సాధ్యం కాదని నచ్చజెప్పిన తర్వాతే త్రిష తన ప్రయాణాన్ని ఆపుకుందని ఎమ్ఎస్ రాజు వివరించారు. ఆ రోజు సాయంత్రం షూటింగ్ ముగిసిన తర్వాత త్రిష ఎక్కడ ఫీలయ్యిందో అని ఆయనే తిరిగి ఫోన్ చేసి, నీతో షూటింగ్ జరిగినంత కంఫర్ట్‌గా ఎవరితోనూ అవ్వదమ్మా అని అనగా.. త్రిష నవ్వుతూ అవును కదా.. మీరు ఇబ్బంది పడుతున్నారు కదా! మీకు అలాగే అవ్వాలి అంటూ సరదాగా ఆటపట్టించిందని ఆయన గుర్తుచేసుకున్నారు. తాము సెట్స్‌లో నటీనటులను ఎప్పుడూ తమ సొంత పిల్లల్లాగే చూసుకుంటామని.. అందుకే తమ మధ్య అంతటి బలమైన బంధం ఉంటుందని ఎమ్ఎస్ రాజు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అగధ – ఒక వైవిధ్యమైన ప్రయోగం దర్శకుడిగా వైవిధ్యమైన రొమాంటిక్ ఎంటర్ టైనర్లను అందించిన ఎమ్ఎస్ రాజు ఈసారి సరికొత్త జోనర్‌ను నమ్ముకుని ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. –అగధ– సినిమా కోసం ఆయన ఎంచుకున్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ కాన్సెప్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల కాలంలో కంటెంట్ నడిపించే భిన్నమైన చిత్రాలను.. దైవిక అంశాలతో కూడిన సస్పెన్స్ డ్రామాలను ఆదరించడానికి ప్రేక్షకులు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలో భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో రూపొందుతున్న ఈ చిత్రం ఇండస్ట్రీ వర్గాల్లోనూ, సోషల్ మీడియాలోనూ మంచి హైప్‌ను క్రియేట్ చేయగలిగింది దర్శకుడిగా ఎమ్ఎస్ రాజు గత చిత్రాలు డర్టీ హరి, మళ్లీ పెళ్లి వంటివి ఒక వర్గం ప్రేక్షకులను మాత్రమే టార్గెట్ చేయగా, అగధ మాత్రం పాన్–ఇండియా స్థాయిలో అందరినీ ఆకట్టుకునేలా భారీ కాన్వాస్‌పై తెరకెక్కింది. సుమారు 45 నిమిషాల పాటు సాగే గ్రాఫిక్స్ విజువల్స్ .. ఉత్కంఠ రేకెత్తించే స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనున్నాయి. మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా వేసవి ముగింపులో ఈ సినిమా థియేటర్లలోకి వస్తే.. సరైన ప్రమోషన్లతో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించే అవకాశం ఉంది. నిర్మాతగానే కాకుండా దర్శకుడిగా కూడా తన మార్క్ విలక్షణతను చాటుకోవడానికి ఎమ్ఎస్ రాజుకు ఈ చిత్రం ఒక కీలక పరీక్షగా మారనుంది.

# దేవర-2పై ఇప్పటికీ కన్ఫ్యూజనే? అసలు ఉన్నట్లా? లేనట్లా?



టాలీవుడ్ లో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారిన సీక్వెల్స్ లో దేవర 2 ఒకటి. మొదటి భాగం భారీ అంచనాల మధ్య విడుదలై మంచి విజయాన్ని అందుకోవడంతో, రెండో పార్ట్ పై అభిమానుల్లో హోప్స్ నేచరుల్ గానే పెరిగాయి. అయితే సినిమా గురించి ఇప్పటివరకు అధికారిక ప్రకటనలు లేకపోవడం, హీరో జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు కొరటాల శివ ఇద్దరూ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్ల దేవర 2 నిజంగానే వస్తుందా? లేదా? అనే డౌట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. అయితే ఇటీవల కొరటాల శివ, నందమూరి బాలకృష్ణతో తన కొత్త సినిమాను ఫిక్స్ చేయడం ఆ చర్చకు మరింత బలం చేకూర్చింది. ఇప్పటికే ఎన్టీఆర్ డ్రాగన్ వంటి భారీ ప్రాజెక్ట్ తో బిజీగా ఉన్నారు. ఆ సినిమా కూడా రెండు పార్టులుగా తెరకెక్కే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది మధ్య వరకు తారక్ డేట్స్ ఖాళీగా లేవని తెలుస్తోంది. దీంతో దేవర 2 ప్రాజెక్ట్ ప్రస్తుతం ముందుకు కదిలే పరిస్థితి లేదని టాక్ వినిపిస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో ఇటీవల జరిగిన ఒక చిన్న పరిణామం కూడా అభిమానుల్లో కొత్త డౌట్లకు దారితీసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా దేవర నిర్మాణ సంస్థ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసింది. అయితే అందులో ఎక్కడా దేవర 2 ప్రస్తావన లేకపోవడంతో ఫ్యాన్స్ కొంత నిరాశ చెందారు. సాధారణంగా పెద్ద సినిమాల సీక్వెల్స్ కు సంబంధించి ఇలాంటి సందర్భాల్లో చిన్న హింట్ అయినా ఇస్తారని భావించిన అభిమానులకు, ఈసారి అలాంటి సూచనలు కనిపించలేదు. అయితే సినీ వర్గాల్లో టాక్ మాత్రం వేరేలా ఉంది. దేవర 2 కథ ఇప్పటికే సిద్ధంగా ఉందని, కొరటాల శివ పూర్తి స్క్రిప్ట్ ను ఎన్టీఆర్ కు వినిపించారని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న కమిట్మెంట్ కారణంగా సినిమా ఆలస్యమవుతున్నప్పటికీ, ప్రాజెక్టు పూర్తిగా ఆగిపోలేదని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా దేవర మొదటి భాగం బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు అందుకోవడంతో, సీక్వెల్ ను వదిలేసే ఆలోచన మేకర్స్ కు లేదని తెలుస్తోంది.

# మాల్దీవుల ఒడ్డున ఈషా రెబ్బా సమ్మర్ ట్రీట్!

తెలుగు బ్యూటీ ఈషా రెబ్బా అంటే టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. హోమ్లీ లుక్స్‌తోనే కాకుండా గ్లామరస్ రోల్స్‌తోనూ మెప్పించగల నటి ఈమె. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని ఫోటోలు కుర్రకారు గుండెల్లో మంటలు రేపుతున్నాయి. మాల్దీవుల వెకేషన్‌లో దిగిన ఈ హాట్ అండ్ స్టైలిష్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. ఈషా ఇచ్చిన సమ్మర్ ట్రీట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం.. ఈషా రెబ్బా తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని మాల్దీవులకు వెళ్ళింది. అక్కడ దాలు అటోల్‌లోని ప్రైవేట్ ఐలాండ్ 'గాదిపురి'లో ఉన్న లగ్జరీ రిసార్ట్ లో ఆమె బస చేసింది. అక్కడి అందమైన లొకేషన్లలో దిగిన ఫోటోలను తాజాగా సోషల్ మీడియాలో పంచుకుంది. "టేక్ మీ బ్యాక్" (నన్ను మళ్ళీ అక్కడికే తీసుకెళ్ళండి) అంటూ క్రేజీ క్యాప్షన్ కూడా పెట్టింది. ఈ ఫోటో షూట్‌లో ఈషా రెబ్బా లుక్ చాలా హాట్‌గా ఉంది. ఆమె వైబ్రెంట్ టర్కోయిస్ కలర్ టూ-పీస్ బికినీలో మెరిసిపోయింది. క్లాసిక్ స్కూప్ నెక్ డిజైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్ ఆమె పర్ఫెక్ట్ బాడీ షేప్‌ను ఎలివేట్ చేసింది. స్విమ్మింగ్ పూల్ పక్కన, సముద్రపు ఒడ్డున ఉన్న వుడెన్ బోర్డ్‌వాక్‌పై ఈషా ఇచ్చిన పోజులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బికినీపై ఈషా వేసుకున్న లేయర్ ఆమె స్టైల్‌ను మరింత పెంచింది. ఇక లైట్ వెయిట్ వైట్ లినన్ లాంగ్ స్లీవ్ షర్టును ఓపెన్‌గా వేసుకుని, బీచ్ కవర్-అప్‌లా దాన్ని స్టైల్ చేసింది. ఇక దీనికి తోడు కళ్ళకు పెట్టుకున్న డార్క్ గ్లాసెస్, కాళ్ళకు వేసుకున్న క్యాజువల్ బ్లాక్ స్లైడ్ శాండల్స్ ఆమె లుక్‌కు పర్ఫెక్ట్ మోడ్రన్ టచ్ ఇచ్చాయి. 'అంతకు ముందు... ఆ తరువాత...' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈషా, తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత అమీతుమీ, అ, బ్రాండ్ బాబు, రాగల 24 గంటల్లో వంటి సినిమాలతో వైవిధ్యమైన నటిగా నిరూపించుకుంది. ఇక నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ సిరీస్ 'పిట్ట కథలు'లోనూ నటించి మెప్పించింది. ఈ ఏడాది తరుణ్ భాస్కర్‌తో కలిసి 'ఓం శాంతి ఓం' మూవీలో నటించి హిట్ అందుకుని మరోసారి వార్తల్లో నిలిచింది. తెలుగు అమ్మాయిలు గ్లామర్ పరంగా ఎవరికీ తీసిపోరని ఈషా రెబ్బా మరోసారి ప్రూవ్ చేసింది. మాల్దీవుల సముద్రపు గాలుల్లో ఆమె చేసిన ఈ సమ్మర్ ఫోటో షూట్ కుర్రాళ్లకు అస్సలు నిద్రపట్టకుండా చేస్తోంది.ఇక ఎప్పుడూ వైవిధ్యమైన పాత్రలతో మెప్పించే ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని క్రేజీ ప్రాజెక్టులతో టాలీవుడ్‌లో దూసుకుపోవాలని ఆశిద్దాం.



# పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

## ముఖ్యమంత్రి ప్రకటించిన వేతనాలను సవరించాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్

గజ్వేల్:23 మే
( ప్రజా కలం ప్రతినిధి)

పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేసినారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కార్మిక శాఖ పరిధిలోని షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాల సవరణ పై సుమారు 14 సంవత్సరాల తర్వాత ప్రకటించడం హర్షనీయమని ఈ సవరణను స్వాగతిస్తున్నామని అన్నారు కానీ ప్రకటించిన వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా లేవని కార్మికులు, కార్మిక సంఘాలు చేసిన డిమాండ్ లను పట్టించుకోకపోవడం తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుందని పెరిగిన వేతనం కార్మికుల అవసరాలకు దేనికి సరిపోదని అన్నారు ముఖ్యమంత్రి వేతనాల పెంపుదల కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని దేశానికి ఆదర్శవంతంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాల పెంపుదల చేస్తున్నామని ప్రకటించారు ప్రస్తుతం వారి సవరణ ప్రకటన ఆచరణలో చూస్తే వేతనాల పెంపుదల లో శాస్త్రీయత లోపించిందని ఆశాస్త్రీయమైన పద్ధతిలో వేతనాలను ప్రకటించారని పేర్కొన్నారు 1948 కనీస వేతనాల చట్టం,డాక్టర్ అక్రాయిడ్ ఫార్ములా,సుప్రీం కోర్టు తీర్పులను అనుగుణంగా వేతనాలు పెంచలేదని అన్నారు 2020-2021 సంవత్సరం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సలహా మండలి బోర్డు ఒక అన్ స్కిల్ కార్మికుడికి నెలకు 18,019 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని సిఫార్సు చేసిందని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా



16,000 రూపాయలు మాత్రమే ప్రకటించడం అన్యాయం అన్నారు ప్రభుత్వం తక్షణమే కార్మికుల, కార్మిక సంఘాల డిమాండ్లను,సలహా మండలి సిఫార్సులను పరిగణలోకి తీసుకొని ఈ వేతనాల పెంపును కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు కార్మికులకు అందేలా సవరించాలన్నారు లేదంటే ఈ ప్రభుత్వం కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు

# ప్రారంభానికి నోచుకోని గజ్వేల్ బస్టాండ్

## ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ :23 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణ బస్టాండ్ నిర్మాణం పూర్తై మూడు నెలలు గడిచినా ఇప్పటికీ ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు.గజ్వేల్ బస్టాండ్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు,ప్రయాణికులతో కలిసి బస్టాండ్ వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజ్ఞాపూర్ బస్టాండ్‌కు రూ.4 కోట్లు,గజ్వేల్ బస్‌బే మరియు బస్టాండ్ నిర్మాణాలకు కలిపి సుమారు రూ.12 కోట్లు మంజూరు చేసి పనులు పూర్తి చేశారని గుర్తుచేశారు. అయితే నిర్మాణం పూర్తయినా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.బస్టాండ్ ప్రారంభం కాకపోవడంతో ప్రయాణికులు,మహిళలు,విద్యార్థులు 45 డిగ్రీల ఎండలో రోడ్లపై బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన బస్టాండ్ నిరుపయోగంగా మారడం బాధాకరమన్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రజ్ఞాపూర్ బస్టాండ్,కోట మైసమ్మ రోడ్డు,రింగ్ రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వం రూ.100 కోట్లతో చేపట్టిన యూజీడీ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.పట్టణంలో పర్మినెంట్ మున్సిపల్ కమిషనర్ లేకపోవడం వల్ల పాలనలో గందరగోళం నెలకొందని, అపరిశుభ్రత పెరుగుతోందన్నారు.గజ్వేల్ బస్టాండ్‌ను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందనా రవీందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా,వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగరావు,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గూడెం కృష్ణారెడ్డి కౌన్సిలర్లు గోలి సంతోష్,కోట బాబు,మరికంటి కనకసేన, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ కొలిచేలిమి స్వామి,మాజీ కౌన్సిలర్లు దుర్గాప్రసాద్,శ్యామల మల్లేశం, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, స్వామి,ఉమర్, అహ్మద్, హనుమంత రెడ్డి స్వామి చారి, శివ, పుల్ల బిరయ్య,మద్ది నరేందర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ప్రయాణికులు తదితరులున్నారు




# జనగణన-2027పై కళాజాతతో ప్రజల్లో అవగాహన.

సిద్దిపేట ప్రజాకలం మే 23.

రాయపోల్ మండల కేంద్రంలో జనగణన-2027 కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన టకల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు శనివారం కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన జనగణన అధికారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో ప్రత్యేక ప్రచార వాహనం ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా కళాకారులు ఆట, పాటల రూపంలో జనగణన ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. జనాభా గణాంకాల ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తాయని తెలిపారు.

కార్యక్రమానికి హాజరైన మండల ఆర్ఐ రాజమల్లు, ఎంపీవో శివకుమార్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు కుటుంబ సభ్యుల వివరాలను సక్రమంగా అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో దుబ్బాక, సిద్దిపేట కళాబృందాల కళాకారులు బిట్ల ఎల్లయ్య, వెంకటాపురం రవి, ఆస రామారావు, కమ్మరి నర్సయ్య, పిల్లుట్ల ప్రకాశ్, తుమ్మల ఎల్లయ్య, సందుర్ల శేఖర్, కొమ్ము రవీందర్, నీరటి రవీందర్, కొమ్ము ఎల్లం, ఎరుపుల తిరుమలయ్య, ముక్కపల్లి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి

## రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి": జగ్గారెడ్డి

## -డీలిమిటేషన్ తర్వాత పార్లమెంట్ సీట్లు 850కి పెరిగితే, కాంగ్రెస్ 500కు పైగా సీట్లు గెలవాలి

## - బీజేపీ మతంను అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో గెలుస్తుంది.

## "యుద్ధం గురించే బీజేపీ మాట్లాడితే ప్రయోజనం ఏమిటి?" - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




సంగారెడ్డి, ప్రతినిధి మే 23 ( ప్రజా కలం)

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గా రెడ్డి శనివారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన "సంవిధాన్ బచావో" (రాజ్యాంగాన్ని కాపాడండి) ఉద్యమం దేశానికి ఎంతో ముఖ్యమైనదని అన్నారు. మహాభారతంలో కర్ణుడికి కవచ కుండలాలు రక్షణగా నిలిచినట్లే, డా. బి.ఆర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం భారతదేశానికి రక్షణ కవచంగా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేసి దేశంలోని పేదలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశంలో సమాచార సాంకేతికతకు పునాది వేశారని, 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధిని, గత 12 ఏళ్ల ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ పాలనతో పోల్చిన జగ్గారెడ్డి, దేశ ప్రగతికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని చెప్పారు. బీజేపీ సోషల్ మీడియా ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపిస్తూ, ఆ పార్టీని "కాక్రోచ్ జనతా పార్టీ"గా అభివర్ణించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, రాజ్యాంగ హక్కులకు వాటిల్లుతున్న ముప్పుపై పౌరులను అప్రమత్తం చేసేందుకే రాహుల్ గాంధీ "సేవ్ ది కాన్స్టిట్యూషన్" ఉద్యమం చేపట్టారని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రజలకు రక్షణ కవచంలా పనిచేస్తుందని, దానిని బలహీనపరిస్తే ప్రజాస్వామ్యానికే ప్రమాదమని హెచ్చరించారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో భారత ప్రజాస్వామ్య సంస్థలు బలోపేతం అయ్యాయని జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల అవసరాలను గుర్తించి, బ్యాంకులను జాతీయం చేశాయని, పేదలకు భూములు, ఇళ్లు పంపిణీ చేశాయని, సాంకేతిక అభివృద్ధికి పునాది వేశాయని కొనియాడారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత బీజేపీ మోసాలు, "ఓటు దొంగతనం" ద్వారా 2019లో అధికారాన్ని నిలబెట్టుకుందని ఆయన ఆరోపించారు. ఎన్నికల పారదర్శకత, స్వేచ్ఛగా ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతపై పౌరుల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని చెప్పారు. బీజేపీ మతాన్ని, దొంగ ఓట్లను ఉపయోగించి అధికారం చేపడుతూ రాజ్యాంగ స్వేచ్ఛను దెబ్బతీస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. బీజేపీ పాలనలో భారతదేశ అప్పు విపరీతంగా పెరిగిందని, పరిస్థితిని ప్రజలు జాగ్రత్తగా గమనించాలని కోరారు. గాంధీ కుటుంబం ఎప్పుడూ ఓట్లు లేదా అధికారం కోసం పనిచేయలేదని, దేశ సంక్షేమం, అభివృద్ధి కోసమే పనిచేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉపాధి హామీ వంటి పథకాలను ప్రవేశపెట్టి పేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని, సామాన్యులకు మొబైల్ ఫోన్లు అందుబాటులోకి తెచ్చేలా సాంకేతిక మార్పులు తీసుకొచ్చాయని తెలిపారు. యుద్ధం గురించి బీజేపీ పదేపదే ప్రస్తావించడంపై ప్రశ్నిస్తూ, యుద్ధాల వల్ల సామాన్య ప్రజలకు వాస్తవంగా కలిగే ప్రయోజనం ఏమిటని జగ్గారెడ్డి నిలదీశారు. పేదలకు భూములు పంచిన ఇందిరా గాంధీ సేవలను ప్రజలు మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం, రాజకీయాలపై మాట్లాడుతూ, బీజేపీ నేతలు ఓట్ల కోసం మాత్రమే హిందూ మతం గురించి మాట్లాడతారని, తాను మాత్రం శ్రీరాముడి పేరుతో ఓట్లు అడగకుండా సొంత నిధులతో ఘనంగా సీతారామ కల్యాణాలు నిర్వహిస్తున్నానని చెప్పారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ హామీ నెరవేరలేదని విమర్శించారు. చరిత్రను ప్రస్తావిస్తూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ పరిపాలనలో ముస్లిం మంత్రులు ఉన్నారని, నెహ్రూ, ఇందిరా గాంధీ కాలంలో నిర్మించిన పాఠశాలల్లోనే బీజేపీ నేతలు చదువుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ 300 లోక్‌సభ స్థానాలను గెలిచేలా చేసి రాహుల్ గాంధీని తదుపరి ప్రధానిని చేయాలని జగ్గారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

తెలంగాణ నుంచి 12 మంది కాంగ్రెస్ ఎంపీలను పార్లమెంటుకు పంపాలని కోరారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవాలన్నా, ప్రత్యేక హోదా పునరుద్ధరించాలన్నా, పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఆ లక్ష్యాలను చంద్రబాబు నాయుడు గానీ, వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గానీ సాధించలేరని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటును వృథా చేసుకోవద్దని, తెలివిగా వినియోగించుకోవాలని సూచించారు. డీలిమిటేషన్ తర్వాత పార్లమెంట్ నియోజకవర్గాలు 543 నుంచి 850కి పెరిగితే, కాంగ్రెస్ 500కు పైగా సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకోవాలని జగ్గారెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో అహంకారం పెరిగిందని ఆరోపిస్తూ, అహంకార నేతలకు కాలమే సమాధానం చెబుతుందని అన్నారు.



# వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌తో పోచమ్మ కుంట అభివృద్ధి

## పోచమ్మ కుంట సహా పలు చెరువుల వద్ద వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు

## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మే 23,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ నాదర్‌గుల్ డివిజన్ అల్మాస్‌గూడ పోచమ్మ కుంట వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో చెరువుల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అప్పటి మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. ఎస్ఎన్‌డీపీ నాలాల అభివృద్ధి, అవుట్‌లెట్‌ల నిర్మాణం, కొత్త కాలనీలకు డ్రింకింగ్ వాటర్ లైన్లు, రిజర్వాయర్లు, డ్రైనేజ్ వ్యవస్థలు, రోడ్ల నిర్మాణం వంటి పనులను ప్రత్యేక నిధులతో పూర్తి చేశామని తెలిపారు.కాలనీల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టామని చెప్పారు. పోచమ్మ కుంట సహా పలు చెరువుల వద్ద వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోమటికుంట అభివృద్ధి పనులు టెండర్ సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పోచమ్మ కుంట వద్ద సుమారు మూడు కోట్ల రూపాయలతో వాకింగ్ ట్రాక్, రైలింగ్, ఓపెన్ జిమ్, పిల్లల ఆట స్థలాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కాలనీ ప్రజలకు పూర్తిస్థాయి సౌకర్యాలు అందించే బాధ్యత తమదేనని మరోసారి స్పష్టం చేశారు.రాష్ట్ర రాజకీయాలపై స్పందిస్తూ, ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నేతలను విమర్శించడంలోనే కాలం గడుపుతున్నారని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కే. చంద్రశేఖర్ రావు మరియు కే.టి. రామారావులను టార్గెట్ చేస్తున్నారని అన్నారు.ఫార్మాసిటీ అంశంపై



మాట్లాడుతూ, గతంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన 14 వేల ఎకరాల భూములపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేయకపోతే రైతులకు భూములు తిరిగి ఇవ్వాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు.రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదని, ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు నమ్మకం తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధి దిశ తప్పకూడదని, ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు సమ్ రెడ్డి వెంకట్ రెడ్డి, రామిడి రామిరెడ్డి, సుర్ణగంటి అర్జున్, తుఫాన్ రెడ్డి, అశోక్, సత్తిరెడ్డి, ముత్యం రెడ్డి, కోటగిరి జంగయ్య మరియు మహిళా నాయకురాలు ఇతర డివిజన్లో నుంచి తరలివచ్చిన నాయకులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రసన్నాంజనేయ స్వామి ని దర్శించుకున్న ఆలయ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సామ నరసింహగౌడ్

మహేశ్వరం, మే 23,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, అల్మాన్‌గూడలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ సామ నరసింహగౌడ్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారికి సుమారుగా రూ.2 లక్షల 25 వేల విలువైన వెండితో రూపొందించే హనుమద్భూషణం (తోక అలంకారం)ను సమర్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భక్తి భావంతో నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# నిమ్స్ వైద్య సిబ్బందిని అభినందించిన మంత్రి

## -200 కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ సర్జరీలు చేసిన ఘణిత నిమ్స్ కే దక్కింది

## -వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ.



సంగారెడ్డి ప్రతినిధి మే 23 (ప్రజా కలం):

నిమ్స్‌లో విజయవంతంగా 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసిన సందర్భంగా నిమ్స్ డాక్టర్లు, సిబ్బందిని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సత్కరించారు.ఈ మేరకు శనివారం నిమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

నిమ్స్‌లో విజయవంతంగా 2,000 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్సలు పూర్తి కావడం తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగానికి గర్వకారణం అని కొనియా డారు. ఈ అరుదైన మైలురాయిని సాధించిన నిమ్స్ వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు, సపోర్ట్ స్టాఫ్ అందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ కొత్త ప్రమాణాలు సృష్టిస్తున్నాయి.ఒకప్పుడు కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ అంటే భారీ ఖర్చుతో కొద్దిమందికే అందుబాటులో ఉండేది.ఈరోజు పేదలకు కూడా రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా అవయవ మార్పిడి వైద్య సేవలు అంది స్తున్నాం.

అవయవ మార్పిడి ఆపరేషన్‌కే కాదు.. ఆపరేషన్ అనంతరం జీవితాంతం ఉచితంగా మెడిసిన్ కూడా అందిస్తున్నాం.తెలంగాణ ప్రభుత్వం డయాలిసిస్ నుంచి ట్రాన్స్‌ప్లాంట్ వరకు పూర్తి కిడ్నీ కేర్ ఎకోసిస్టమ్ నిర్మిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 100కు పైగా డయాలిసిస్ కేంద్రాలు పనిచేస్తున్నాయి.మరో 79 కొత్త డయాలిసిస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం.

నిమ్స్‌తో పాటు గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల్లో కూడా అవయవ మార్పిడి సేవలను బలోపేతం చేస్తున్నాం. గాంధీ ఆస్పత్రిలో స్టేట్ ఆర్గన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఇటీవలే ప్రారంభించుకున్నాం.సనత్‌నగర్ టిమ్స్ ను ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ గా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.

# ఎండల పట్ల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### సాయంత్రం నాలుగు గంటల వరకు అవసరమైతే తప్ప బయటకు రావద్దు

### బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

మహేశ్వరం, మే 23,(ప్రజా కలం)

ఎండల పట్ల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.వృద్ధులు గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు ఉదయము 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని అన్నారు.శరీరానికి తగినంత ద్రవాలు అందేలా తరచూ నీరు మజ్జిగ కొబ్బరి నీళ్లు నిమ్మకాయ రసం వంటి పానీయాలు తీసుకోవాలని అన్నారు. ఎండలో బయటకు వెళ్ళవలసిన పరిస్థితి వస్తే టోపి గొడుగు కాటన్ గుడ్డ ఉపయోగించుకొని



బయటికి వెళ్ళవలెను అధిక దాహం తల తిరగడం బలహీనత వాంతులు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని అత్యవసర తప్పదు. వెళ్లాలి అన్నప్పుడు మాత్రమే బయటికి వెళ్లాలి..వచ్చే పదిహేను రోజులు మనందరం జాగ్రత్తలు తీసుకోవాలని బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించడం సామాజిక బాధ్యత -ఏసీపీ శంకర్ రాజు

## ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత పై అవగాహన సదస్స



కంటోన్మెంట్, మే 23:0ప్రజా కలం ప్రతినిధి

రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉందని, ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు పేర్కొన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపిఎస్ ఆదేశాల మేరకు, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-× డీసీపీ కె. రాహుల్ రెడ్డి పర్యవేక్షణలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఒక ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ రోడ్డులోని అశోక్ మై హోమ్ ఛాంబర్ వేదికగా జరిగిన ఈ సదస్సుకు సత్వేన్ (సత్యం వెంచర్ ఇంజనీరింగ్ సర్వీసెస్) సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు హాజరయ్యారు.

హీరో కార్ప్ మేనేజర్ సాదిక్ సాగర్ సమన్వయంతో జరిగిన ఈ సమావేశంలో ఏసీపీ శంకర్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులకు రోడ్డు భద్రత, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులపై సంక్షిప్త సమాచారాన్ని అందించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం విస్మరించకూడదని ఆయన సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలు ప్రమాదంలో పడేసినట్లవుతుందని హెచ్చరించారు.

డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లో మాట్లాడటం వల్ల శ్రద్ధ తగ్గి ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.ఇక సిగ్నల్స్ పాటించకపోవడం, చిన్నపాటి ఉల్లంఘనలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తున్నాయని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను గౌరవించినప్పుడే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆర్ఎస్ఐ ఎ. అశోక్ రెడ్డి, సత్వేన్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ కె. హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం మే 23.

రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలోని ఆర్డీఓ ఛాంబర్‌లో రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడంపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ చంద్రకళతో కలిసి రెవెన్యూ




అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టు మన జిల్లాలోని రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాల మీదుగా వెళ్తున్నందున భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా మండలాల వారీగా భూ సేకరణ వివరాలను రెవెన్యూ అధికారులతో సమీక్షించి, గ్రామాల వారీగా ప్రణాళికాబద్ధంగా భూ సేకరణ చేపట్టాలని సూచించారు. రీజనల్ రింగ్ రోడ్ వల్ల ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయో భూస్వాములకు స్పష్టంగా వివరించాలని తెలిపారు.

భూమి సేకరణ అనంతరం నష్టపరిహారం అందించిన తర్వాత సంబంధిత భూములను రెవెన్యూ అధికారులు అధికారికంగా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఈ మొత్తం ప్రక్రియను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు, ఇతర సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సేకరణ పూర్తయిన అనంతరం నేషనల్ హైవే అధికారులకు నియమావళి ప్రకారం భూములను అప్పగించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు మృతి బాధాకరం.

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు.

సిద్దిపేట ప్రజాకలం మే 23:

ఉమ్మడి దౌల్తాబాద్ మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. రాయపోల్ మండలం రామారం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ తలారి నర్సింలు భౌతిక కాయానికి ఎంపీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఉమ్మడి దౌల్తాబాద్ మండలం ఉన్న సమయంలో తలారి నర్సింలు వైస్ ఎంపీపీగా ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. బీజేపీలో చేరిన తరువాత పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశారని పేర్కొన్నారు. కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయిందని, ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని సూచించారు. తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మంకిడి స్వామి, మాజీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ అబ్బగౌని మంగమ్మ రామస్వామి గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు టెంకంపేట నర్సింలు, నాయకులు వెంకట్ గౌడ్, గోపాల్, తూర్పు లక్ష్మణ్, ప్రసాద్, సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల క్షేమం, వ్యాపారుల అభివృద్ధి రెండు కళ్ళు- ఎమ్మెల్యే శ్రీగణేష్

## లాల్ బజార్ మార్కెట్ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం



కంటోన్మెంట్: మే 23 :ప్రజా కలం ప్రతినిధి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరి లాల్ బజార్ మార్కెట్ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సామరస్య పరిష్కారం చూపారు.మార్కెట్‌తో ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి, తమను ఆదుకోవాలని స్థానిక కాంగ్రెస్ నాయకుడు మురళీ ముదిరాజ్ ఆధ్వర్యంలో వ్యాపారులు ఇటీవల ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, ట్రాఫిక్ ఉన్నతాధికారులతో కలిసి లాల్ బజార్ మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక వ్యాపారులు, అధికారులతో చర్చించారు.వాహనదారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,తరతరాలుగా ఇక్కడే వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న వారి ఉపాధికి భంగం వాటిల్లకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు.

రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని, అధికారులకు పూర్తిస్థాయిలో సహకరిస్తూ వ్యాపారం నిర్వహించుకోవాలని ఆయన వ్యాపారస్తులకు సూచించారు.తమ సమస్యపై సానుకూలంగా స్పందించి శాశ్వత పరిష్కారం చూపినందుకు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజా క్షేమం,వ్యాపారుల అభివృద్ధి తమకు రెండు కళ్ల లాంటివని, ఎలాంటి సమస్యనైనా సామరస్య పూర్వక చర్చలతోనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మురళీ ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాగినేని సరిత పలువురు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కురుమ సరిత తిరుపతియ్య కి శుభాకాంక్షలు తెలిపిన హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం జంటనగరాల అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

మహేశ్వరం, మే 23, (ప్రజా కలం)

తెలంగాణ గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్పర్సన్ ని హైదరాబాద్ పాలమూరు కురుమ సంఘం జంటనగరాల అధ్యక్షులు కాటేదన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు మందారం కృష్ణ గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం 15/1951 ప్యానెల్ 2 తరుపున బాధ్యతలు స్వీకరించిన మా కురుమ ముద్దుబిడ్డ సరిత తిరుపతియ్య ని వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాబోవు 27 28వ తేదీల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి వచ్చి గొర్రెల వ్యాపారం చేసుకుని గొర్ల కాపర్లకు అనేక విధాలుగా అక్కడ ఉన్న స్థానికులు ఇబ్బందులు సమస్యలు వారికి వివరించడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించారు. పోలీస్ డిపార్ట్మెంట్ ఏసీపీ కి ఫోన్ కాల్ చేసి మాట్లాడారు ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్యానెల్ 2 నాయకులు దొడ్డి శ్రీనాథ్, కారికే సత్యనారాయణ, మాదారం కృష్ణ, కాటేదన్ డివిజన్ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్,చిన్న పల్లి సురేష్, అశోక్,



ఆడికే సంతోష్, కారికే సాయి, రమేష్ కురుమ, పూజారి ప్రవీణ్, ఐలేష్, ఉప్పల్ శ్రీను , పోచయ్య , శ్రీనివాస్, రాజు, రవి , ఆనంద్ , శంకర్ , శేఖర్ , కిరణ్ , నరేష్ , రిషి , రామ్ కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం

### గజ్వేల్‌లో రైతుల ఆగ్రహ జ్వాలలు..

### రోడ్డుపై వడ్లకు నిప్పంటించి నిరసన

గజ్వేల్:23 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలో రైతుల నిరసన ఉద్రిక్తంగా మారింది. ప్రభుత్వం వడ్లు,మొక్కజొన్నలు, పొద్దుతిరుగుడు పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు భారీ ఆందోళనకు దిగారు.

గజ్వేల్--తూప్రాన్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన చేపట్టారు.సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం రోడ్డుపై వడ్లు పోసి వాటికి నిప్పంటించి తమ నిరసనను తెలియజేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

రైతుల ఆందోళనతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.పలువురు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల నుంచి వడ్లు, మొక్కజొన్నలు, పొద్దుతిరుగుడు పంటలను వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.



# సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి,మే23(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ కాలనీ రోడ్ నెం. 2లో రూ.54 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఇంజనీరింగ్



అధికారులు,స్థానిక కాలనీవాసులు, నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ,ప్రతి కాలనీలో అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు డి.ఈ లౌక్య,ఏఈ దివ్య జ్యోతి,మాజీ కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్,బీఆర్ఎస్ నాయకులు రావుల అంజయ్య,మేకల రాము యాదవ్,జేఏసీ వెంకన్న, బైరు అనిల్,భిక్షపతి, నర్సింగ్ రావు,ఖలీల్, సిద్ధిరాములు,శ్రీరాములు యాదవ్,నరహరి,కిట్టు, వాసు తదితరులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పై విధి విధానాల ప్రకటన

### హిల్ట్ పాలసీ పై అధికారికంగా విధివిధానాలను ఆన్ లైన్ లో విడుదల చేసిన పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఎం.డి శశాంక

సంగారెడ్డి ప్రతినిధి మే 23(ప్రజా కలం):

హైదరాబాద్‌లోని పాత పరిశ్రమల భూములను మల్టీ-యూజ్ జోన్లుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం హిల్ట్ పాలసీ విధివిధానాలను అధికారికంగా ఆన్ లైన్ లో విడుదల



చేశారు. శనివారం సెక్రటేరియట్ లో మంత్రి శ్రీధర్ బాబు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లాంఛనంగా ఆన్లైన్ లో ఈమేరకు పాలసీ విధి విధానాలను విడుదల చేశారు. ఓ ఆర్ ఆర్ పరిధిలో ఉన్న సుమారు 9,292 ఎకరాల పరిశ్రమల భూమి మార్పిడి లక్ష్యంగా ఈ పాలసీ ని రూపొందించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సంబంధించిన ఈ భూములను నివాస ప్రాజెక్టులు,ఐటీ పార్కులు,వాణిజ్య సముదాయాలు,ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసేందుకు వెసులుబాటు కలుగుతుంది. శనివారం మంత్రి శ్రీధర్ బాబు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీజీఐఐసి ఎండి శశాంక లు ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న పరిశ్రమ ల యజమానుల తో సమావేశం అయ్యారు. హిల్ట్ పాలసీ విధి విధానాల అమలు విషయం లో వారి అభిప్రాయాల ను అడిగి తెలుసుకున్నారు. పూర్తి విధి విధానాలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే సలహాల కోసం టోల్ ఫ్రీ నంబర్ ను సైతం ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

### 137 మంది యువతకు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేత
### ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి :
### అడిషనల్ కలెక్టర్ పాండు

సంగారెడ్డి, ప్రతినిధి మే 23:(ప్రజా కలం):

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలకు ఎంపికైన 137 మంది అభ్యర్థులకు కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలు లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు జాబ్ ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. జాబ్ మేళాల ద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను యువతకు చేరువ చేస్తున్నామని తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కేవలం ఉద్యోగం పొందడం మాత్రమే కాకుండా విధుల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తే మరింత మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఉద్యోగాల్లో చేరిన యువత తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం తుల్జారాం నాయక్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.




# మహేశ్వరం ఎమ్మెల్యే శంకుస్థాపనలకే పరిమితమా

### - మంఖల్ నుండి హర్షగూడ బీటీ రోడ్డు కు మోక్షం ఎప్పుడో...?
### - శంకుస్థాపన చేసి 3 సంవత్సరాలు అవుతున్న మొదలుకాని బీటీ రోడ్డు పనులు
### -ప్రమాదానికి నిలయంగా హర్షగూడ రోడ్డు
### - హర్షగూడ బీటీ రోడ్డు పనులు వెంటనే మొదలుపెట్టాలి - హర్షగూడ బిజెపి నాయకులు రవి నాయక్






మహేశ్వరం, మే 23, (ప్రజా కలం)

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపనలకే పరిమితమా అని హర్షగూడ బిజెపి నాయకులు రవి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో సబితా ఇంద్రారెడ్డి మంఖల్ నుండి హర్షగూడ వరకు బీటి రోడ్డు కోసం శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభం కాలేదని రోడ్డు పూర్తిగా గుంతలు గుంతలుగా ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని రాత్రి పూట గుంతలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్న కనీసం పట్టించుకోకుండా స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జోక్యం చేసుకొని హర్షగూడ బీటీ రోడ్డు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా బాధ్యత తీసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని రవి నాయక్ కోరారు. లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రవి నాయక్ హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలుగా స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు రోడ్ ఎప్పుడు పడుతుందా అని కానీ చూచిచూచి ప్రజలకే ఆశ నిరాశ అయిందని అనే బిటి రోడ్డు మాత్రం కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోనైనా గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని రవి నాయక్ కోరారు.



# ఘనంగా ప్రారంభం మైన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

కూకట్ పల్లి, మే 23, ప్రజా కలం ప్రతినిధి:

వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని ఎస్ ఎల్ వి ప్రో బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్ రావు, వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్‌తో పాటు పలువురు క్రీడా ప్రముఖులు, కోచ్‌లు, నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వికారాబాద్ జిల్లా నుంచి రికార్డు స్థాయిలో క్రీడాకారులు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనడం హర్షణీయమన్నారు. జిల్లా బ్యాడ్మింటన్ అభివృద్ధికి అధ్యక్షుడు కొసరాజు లక్ష్మణ్, కార్యదర్శి యువిఎన్ బాబు, సభ్యులు సుబ్బారెడ్డి, విజయ్‌కుమార్, పీవీఎల్ కుమార్, ఏవి రమణా రెడ్డిలు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే అకాడమీ నిర్వాహకులు చీఫ్ కోచ్ జయంత్, ఎం రామరాజు, సాయితేజలను అసోసియేషన్ ప్రత్యేకంగా అభినందించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ, ప్రోత్సాహం అందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వారి సమిష్టి కృషి ఫలితంగానే ఈ ఏడాది ఏకంగా 530 మంది క్రీడాకారులు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. ఈ స్థాయిలో పాల్గొనడం వికారాబాద్ జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడల పట్ల పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనమన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ యువ




క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంగారెడ్డి కలెక్టర్ ను కలిసినా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

### - జిల్లాలో పలు అభివృద్ధి పనుల అంశంపై చర్చించిన ప్రజాప్రతినిధులు.



సంగారెడ్డి ప్రతినిధి, మే 23 (ప్రజా కలం):

జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతం కోసం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కలిసి కలిశారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, కొత్త బోర్‌వెల్స్ మంజూరు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే ఎమ్మెల్యే కోట కింద 40 శాతం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ నుంచి గౌసాబాద్, జహీరాబాద్ నుంచి బోనస్‌పూర్--తాండూర్ రోడ్డు, జహీరాబాద్ నుంచి అల్గోల్, దిగ్వల్ నుంచి సరసంఘం వరకు ఉన్న ప్రధాన రహదారులు దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. పూర్తయిన వేజ్--నాన్‌వేజ్ మార్కెట్ యార్డును ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తన నియోజకవర్గంలో నెలకొన్న ఇరిగేషన్ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. సాగునీటి ఇబ్బందులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ జొన్నల కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ఒక ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తున్నప్పటికీ ప్రభుత్వం కేవలం 10 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలిపారు. కనీసం ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం సంగారెడ్డి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, రోడ్లు, తాగునీరు, మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. కార్యక్రమలో మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, తట్టు నారాయణ, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , చింత సాయినాథ్, గోవర్ధన్ నాయక్ , సర్పంచ్ హరివర్ధన్ ఉన్నారు .

# అడిరాజుపల్లి అనంత ప్రసాద్ శర్మ సంస్మరణ సభ

కూకట్ పల్లి, మే 23, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్‌పల్లి సుమిత్రా నగర్‌లోని శ్రీ కనకదుర్గ దేవాలయం వద్ద నిర్వహించిన శ్రీ కనకదుర్గ దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ అడిరాజుపల్లి అనంత ప్రసాద్ శర్మ సంస్మరణ సభ లో అనంత ప్రసాద్ శర్మ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులతో కలిసి నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు.

ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు మాట్లాడుతూ బ్రహ్మశ్రీ అడిరాజుపల్లి అనంత ప్రసాద్ శర్మ ఆకాల మరణం ఎంతో బాధించిందని వారు ముందుండి భక్తులతో కలిసి శ్రీ కనకదుర్గ దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆధ్యాత్మిక సేవలకు గాను అంకితభావంతో పనిచేసిన మహనీయులు అని వారి సరళ జీవనం, భక్తి భావం, సనాతన ధర్మ పరిరక్షణకు చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచాయని, భక్తుల పట్ల ప్రేమాభిమానాలతో, మానవత్వ విలువలను చాటిచెప్పిన గొప్ప వ్యక్తిగా వారు చిరస్మరణీయులు అని అన్నారు. వారి ఆత్మకి




శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కనకదుర్గమ్మ అమ్మ వారిని వేడుకోవడం జరిగింది.

## టిపిసిసి వైద్య ఆరోగ్య విభాగం జిల్లా చైర్మన్ గా డాక్టర్ ఎన్ వై రామచంద్ర



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 23 ప్రజా కలం : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైద్య ఆరోగ్య విభాగం జిల్లా చైర్మన్ గా ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన దేవి ఆసుపత్రి వైద్యులు నాగ యశ్వంత్ రామచంద్ర నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం టి పి సి సి రాష్ట్ర శాఖ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య విభాగం కాంగ్రెస్ కమిటీ చైర్మన్ రాజీవ్ లు అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వారు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవి ఆసుపత్రి ఎండి దుంపల మహిపాల్, సిబ్బంది, వైద్యులు రామచంద్ర కు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## పి పి సి లను సందర్శించిన ఆర్ డి ఓ ప్రభాకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 23 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి, లింగారెడ్డిపేట, కళ్యాణి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక ఆర్డిఓ ప్రభాకర్ తహసిల్దార్ ప్రేమ్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయా



కేంద్రాల ఇన్చార్జిలకు సూచించారు. ఈ క్రమంలో పలువురు రైతులు తమకు లారీల కొరత ఉందని దృష్టికితేగా వెంటనే స్పందించిన ఆయన లారీని రప్పించారు. లారీల విషయంలో ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే తమ దృష్టికి తేవాలని ఆయన సెంటర్ ఇన్చార్జిలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణి శోభ, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.



# సమావేశమైన మున్సిపల్ పాలకవర్గం

### - పలు తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 23 ప్రజా కలం : ఎల్లారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సాధారణ సమావేశం శనివారం చైర్మన్ పద్మ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగినట్లు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ వెల్లడించారు. ఈ సందర్భంగా తీర్మానాలకు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఆమోదించిన తీర్మానాలు ఇవే.

1. పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులలో తాగునీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి బోర్ మోటార్ల కొనుగోలు కొరకు రూ. 20.00 లక్షలు ఏకగ్రీవంగా ఆమోదించారు.
2. అన్ని వార్డులలో ఇమ్యాక్స్ లైట్లు (36ఔ, 50ఔ, 100ఔ) కొనుగోలు కొరకు రూ.10.00 లక్షలు ఏకగ్రీవంగా ఆమోదించారు.
3. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కల్వర్టులు, చిన్న మురికి కాలువల నిర్మాణాల కొరకు రూ. 10.00 లక్షలు ఏకగ్రీవంగా ఆమోదించారు.
4. పురపాలక సంఘ కార్యాలయ సానిటేషన్ సిబ్బందికి నెలసరి సబ్బులు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలు, అలాగే కార్యాలయ సిబ్బందికి 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించుటకు ఏకగ్రీవంగా ఆమోదించారు.
5. రానున్న వర్షాకాలం దృష్ట్యా పట్టణ ప్రజలు దోమల బారినపడకుండ తగు ముందస్తు చర్యలు తీసుకొనుటకు గాను ఏకగ్రీవంగా ఆమోదించారు.
6. పురపాలక సంఘ పరిధిలోని అన్నీ వార్డులలో ప్రజల అవసరాల నిమిత్తం బాడీ ఫ్రీజర్ కొనుగోలు చేయుటకు ఏకగ్రీవంగా ఆమోదించారు.
7. పట్టణ పరిదిలోని కోతులు, పందుల, కుక్కల బెడద నివారించడానికి ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించడం జరిగింది.

ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మత్తమాల భాగ్యవతి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## రైతులు మేలు రకమైన విత్తనాలను మాత్రమే వాడాలి

### - రుద్రూర్ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త ఫిర్దోజ్ షహనా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 23 ప్రజా కలం : రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు మేలు రకమైన విత్తనాలను మాత్రమే వాడాలని, తద్వారా అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని రుద్రూర్ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త ఫిర్దోజ్ షహనా సూచించారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్పూర్ గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆయా రకాల పంటల సాగు విధానం, పంటలపై చీడపీడల నివారణ, ఎరువుల యాజమాన్యం గురించి ఆమె రైతులకు విపులంగా వివరించారు. అలాగే పంట అవశేషాలను కాల్చకూడదని వాటిని భూమిలోనే దున్నడం వల్ల కలిగే లాభాలను సైతం రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షలపై అవగాహన కల్పించారు. అనంతరం పంటల దిగుబడి, సస్య రక్షణ చర్యలకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మండల వ్యవసాయ అధికారిణి శోభ, రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు ప్రారంభం పట్ల గ్రామస్తుల హర్షం

### - రూ.2.75 కోట్లతో వెల్లుట్ల-వెంకటాపూర్ బీటి రోడ్డు పనులు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 23 ప్రజా కలం : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక చొరవతో వెల్లుట్ల వెంకటాపూర్ గ్రామానికి రూ. 2.75 కోట్లతో బీటీ రోడ్డు పనులు శనివారం ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నిజ్జన మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా గ్రామానికి వెళ్లే రోడ్డు బాగాలేక తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా వెంకటాపూర్ గ్రామం అభివృద్ధికి దూరమైంద న్నారు.

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఎన్నికల సమయంలో తమ గ్రామానికి వచ్చి అనేక హామీలు ఇచ్చినా, గెలిచిన తర్వాత గ్రామ సమస్యల ను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. తమ ఓట్లతో గెలిచిన నాయకుడు స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారి గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. కాని ప్రస్తుత ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు 2023 ఎన్నికల ప్రచారంలో తమ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, గెలిచిన వెంటనే గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2.75 కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజ్జన పోచయ్య, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ శివ, వార్డ్ మెంబర్ మహేందర్, తుమ్మల అంజయ్య, గొల్ల సాయిరాం, మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## మాటల ప్రభుత్వం కాదు...

# చేతల ప్రభుత్వం మాది

- -8.9 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే
- - ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తా
- - ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నా
- - ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- - తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో పర్యటన.
- - అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే...



రంగారెడ్డి జిల్లా , ఆదిభట్ల సర్కిల్, మే 24, ప్రజా కలం :

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి , మంత్రులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చటమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్ డివిజన్ పరిధిలోగల మునగనూర్, ఇంజాపూర్, బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడ, కమ్మగూడ, యంజాల్ లోని పలుకాలనీల్లో ఆయన పర్యటించారు. రూ. 8.9కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీల్లో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవతో హెచ్.ఎం డీ ఏ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించి,రోడ్ల నిర్మాణం పూర్తిచేయించినట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల కొరత లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తూనే,మరోవైపు పేదల కోసం సంక్షేమ పథకాలను పెద్దఎత్తున అమలు చేస్తున్నామన్నారు.

ఎన్నికల వేళ ఇచ్చిన హామీలనే కాకుండా ఏళ్ల తరబడిగా నియోజకవర్గంలో గత ప్రభుత్వం పట్టించుకోని సమస్యలన్నింటికి పరిష్కారం చూపుతున్నట్లు మల్ రెడ్డి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు తనతో కలిసి రావాలని, రాజకీయాలకు అతీతంగా నిధులు అందజేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యంతో చేస్తున్న కార్యక్రమాలకు బీఆర్ఎస్ అడ్డుతగులడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని తెలిపారు.

# పర్యాటకంలో దేశంలోనే తెలంగాణ ముందంజగా నిలుస్తాం

### - ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తాం
### - పర్యాటక రంగ అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం
### - ప్రతిపాదనలతో రండి.. ప్రాజెక్టులను కలిసి పూర్తి చేద్దాం
### - ఎటువంటి ఆటంకాలు లేకుండా అనుమతులు మంజూరు చేస్తాం
### - పర్యాటక రంగంలో కొత్త ఆవిష్కరణలకు, సృజనాత్మకతకు పెద్దపీట
### - పర్యాటక సదస్సులో మంత్రి జూపల్లి కృష్ణారావు




హైదరాబాద్ ,మే 24 , ప్రజా కలం :

పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్గా మారుస్తామని,తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (చీఱుఎవీ) ప్రాంగణంలో శనివారం "డెస్టినేషన్ తెలంగాణ -- రోడ్ అహెడ్" పేరిట నిర్వహించిన ప్రతిష్టాత్మక పర్యాటక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ '99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పర్యాటక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఈ సదస్సును నిర్వహించారు.రాష్ట్రంలోని పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని, ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేస్తామని అన్నారు. తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకోసం కొత్త పర్యాటక పాలసీని తీసుకువచ్చామని తెలిపారు.

పర్యాటక రంగంపై పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు, యాజమాన్యాలు ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతిపాదనలతో పాటు డీపీఆర్ (ఖూ=)లను సమర్పిస్తే, ఎలాంటి జాప్యం లేకుండా అనుమతులు ఇస్తామని హామీ ఇచ్చారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్'లో భాగంగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తుందని, నూతన పర్యాటక విధానంలో భాగంగా అన్ని రకాల ప్రోత్సాహకాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.

నిరర్ధకంగా ఉన్న ఆస్తులను పర్యాటక అవసరాల కోసం దీర్ఘకాలిక లీజు పద్ధతిలో కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని ద్వారా పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు.

పర్యాటక ప్రాజెక్టుల నిర్వహణలో ఆసక్తి గలవారు కొత్త ఆవిష్కరణలు, సృజనాత్మక ప్రతిపాదనలతో రావాలని కోరారు. ఎంపిక చేసిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం 'ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' (జుూ×) ప్రకటనలు జారీ చేయనుందని, దీని ద్వారా ఎంపికైన సంస్థలకు డిజైన్లు, ప్రాజెక్ట్ అంచనాల వ్యయాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు. కొన్ని పర్యాటక ప్రాంతాల్లో కనీస అవసరాలైన తాగునీరు, రెస్ట్ రూమ్స్ (టాయిలెట్స్), వసతి గృహాలు, రెస్టారెంట్లు కూడా లేవని, వీటిని అధిగమించేందుకు మౌలిక వసతులు, మొబైల్ గ్లాస్ హౌస్లు, కాన్వాస్ టెంట్లు వంటి ఆధునిక వసతుల ఏర్పాటుకు ప్రైవేట్ వ్యక్తులు ముందుకు రావాలని, వారికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని చెప్పారు.

పర్యాటక రంగం కేవలం వినోదం మాత్రమే కాదని, ఇది రాష్ట్ర, దేశ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచే కీలకమైన రంగమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన చిన్న దేశాలు పర్యాటకంపైనే ప్రధానంగా ఆధారపడి ఉన్నాయని ఉదాహరించారు. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, ప్రమోట్ చేయడం, అభివృద్ధి చేయడం మనందరి సమిష్టి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యాటక రంగం వృద్ధి చెందితేనే అనుబంధ పరిశ్రమలు లాభపడతాయని, యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దేశ, విదేశీ పర్యాటకలను ఆకర్షించేలా రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇప్పటికే భువనగిరి కోటలో రోప్వే వంటి పర్యాటక ఆకర్షణలపై దృష్టి సారించామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టీజీటీడీసీ పటుల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మణ్ రజింత్ నాయక్, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, పురావస్తు శాఖ డైరెక్టర్ ప్రొ. అర్జున రావు, రామోజీ ఫిల్మ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ ఏ. విశ్వంభర రావు, ఎక్స్పీరియం పార్క్ చైర్మన్ రామడుగు రామ్ దేవ్ రావు, ప్రగతి రిసార్ట్స్ చైర్మన్ జీబీకే రావు, వేద కుమార్, అలంకృత రిసార్ట్స్ ఎండీ ఆదిత్య దీన్ దయాల్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులతో రాష్ట్రం సస్యశ్యామలం

## -సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి



భూదాన్ పోచంపల్లి మే 23 (ప్రజా కలం )

రైతులతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని పోచంపల్లి మండలం అంతమ్మ గూడెం గ్రామ సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో యాసంగిలో అత్యధిక దిగుబడి ఎకరాకు లో వంద నుండి 110 బస్తాలు పండించిన సుమారు 15 మంది రైతులకు సర్పంచ్ గుమ్మి జంగారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అంతమగుడంలో ఎకరాకు వందకు పైగా పండించడం రైతుల కృషిని ఆయన కొనియాడారు. ఈసారి వర్షాలు బాగా పడటంతో తాగునీ వర్షపు నీటి ద్వారా అధిక దిగుబడి వచ్చిందని ఆయన తెలిపారు. కాగా ఈ ప్రాంతాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నిరంతరం నీటిని అందిస్తే మరింత సాగు విస్తీర్ణం చేయడానికి దోహదమవుతుందని ఇప్పటికే ఎంతోమంది రైతులు భూమి ఉన్నప్పటికీ సాగు చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ ప్రాంతానికి వెంటనే మెహర్ నగర్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని అందించాలని ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు, ఎమ్మెల్యే ఈ విషయంపై సానుకూలంగా స్పందించి తక్షణంగా దీనికి సంబంధించిన చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ ప్రాంతానికి నీటిని అందిస్తే మరింత విస్తృతస్థాయి పంటలు పండించడానికి వీలవుతుందని ఆయన పేర్కొన్నారు. పండించిన రైతులు ఆర్ల జనార్ధన్, బండ ముత్యాలు, వస్పరి రవీందర్, వసుపరి శ్రీశైలం, రావుల శేఖర్, గుమ్మి వెంకటరెడ్డి, రావుల వెంకటేష్, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండ మురహరి, వార్డు మెంబర్లు వల్లూరి అండాలు కుమార్, రావుల కవిత పాండు,రావుల రఘు, రావుల లింగస్వామి, రావుల రవి చందన శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల తిరుమలేష్, వైస్ చైర్మన్ వస్పరి జహంగీర్, రావుల పావని,వస్పరి నవీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వివోఏల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

వలిగొండ మే 23 ప్రజాకలం:మండల కేంద్రంలో ఐకేపీ వివోఏలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కివినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వివోఏలు, ఎమ్మెల్యేను కలిసి,తమ న్యాయమైన డిమాండ్లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వీవోఏలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను



ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నామని,కనీస వేతనం కూడా ఇవ్వకుండా ప్రభుత్వం తమను వెట్టి చాకిరి చేయిస్తుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీవోఏల ప్రధాన డిమాండ్లలో నెలకు రూ. 20 వేల వేతనం అమలు, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోట్ చేయడం,రూ. 20 లక్షల భీమా సౌకర్యం కల్పించడం,ట్యాబ్ సౌకర్యం అందజేసి,జీవో 58 ను సవరించాలన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమస్యలను విని,తక్షణమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివోఏల మండల అధ్యక్షురాలు చేగురి బాలమణి,కార్యదర్శి మద్దెల ఇందిర,నిర్మల,బత్తిని వనజ,జంగం సైదమ్మ,అనపర్తి బిక్షపతి,దనమ్మ,నవనీత, శ్రీలత,రమణ,పద్మ, సిద్దమ్మ,లావణ్య,జంగయ్య,నర్సింహ,బాలరాజు,ధనుంజయ,తది తరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ఆఫీస్ జాయింట్ సెక్రటరీగా బానోతు పడిత్య నాయక్ నియామకం

హైద్రాబాద్ మే 23(ప్రజాకలం న్యూస్)

భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఆఫీస్ జాయింట్ సెక్రటరీగా బానోత్ పడిత్య నాయక్ ను నియమించిన సందర్భంగా శుభాకాంక్షలు వెల్లవెత్తుతున్నాయి. ఈ సందర్భంగా పడిత్యనాయక్ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తనను నియమించి, నాపై అపారమైన నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రత్యేకంగా ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవి నాయక్ కి తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని నిరంతరం మార్గదర్శనం చేస్తున్నారని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ మల్లారెడ్డి గారు, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చేతన హరీష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనకు సహకరించిన హబ్సిగూడ డివిజన్, జిల్లా,రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గిరిజన సమాజ అభివృద్ధికి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని బానోతు పదిత్య నాయక్ పేర్కొన్నారు.



# ప్రభుత్వ సొమ్ము వృధా

## పట్టించుకునే నాధులు లేకపాయే







భూదాన్ పోచంపల్లి మే 23, ( ప్రజా కలం )

పోచంపల్లి మండలం జలాల్ పుర్ గ్రామ పరిధిలో పబ్లిక్ లేక్ వ్యూ పార్కును పట్టించుకునే నాధులే లేకపోయారని సందర్శకులు అంటున్నారు. పోచంపల్లి నుండి హైదరాబాద్ కి వెళ్లే రోడ్డు మార్గంలో రామానంద తీర్థ ఇనిస్ట్యూట్ చెరువు పక్కన ఉన్న లేక్ వ్యూ పార్క్ లో కనీసం పార్కులో ఏర్పాటు చేసిన గ్రీనరీ, చెట్లుతో నిత్యం పచ్చదనంతో ఉండాల్సిన పార్కు నీళు లేక చెట్లు ఎండిపోవడంతో సందర్శకులు విమర్శలు వినిపిస్తునన్నాయి. ప్రభుత్వ సొమ్ము వృధా అవుతుంది, అని సందర్శకులు అంటున్నారు. పార్కులో కేవలం చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు, కోతుల నుంచి వచ్చిన వ్యర్థాలతో కనిపిస్తున్నాయి. చెత్తతో చిందరవల్లంగా పార్కు కనిపిస్తుందన్నారు. ఆదివారం సెలవుల దినాల్లో సందర్శకులతో పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాల్సిన పార్కు ఇప్పుడు ఎండిన మొక్కలతో కనిపిస్తుందని సందర్శకులు అంటున్నారు. దీనిపైన ప్రభుత్వం అధికారులు చొరవ తీసుకోవాలని మొరపెట్టుకుంటున్నారు సందర్శకులు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓపెన్ చేసిన ఈ పార్కును ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపైన ఎందుకు దృష్టి పెట్టడం లేదు . ప్రతినిత్యం ఇదే రోడ్డు మార్గంలో స్థానిక ఎమ్మెల్యే పోచంపల్లికి ఎన్నోసార్లు వచ్చి వెళ్తున్నారు ఇది కనిపించడం లేదా ఏమో అని అన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వెళుతుంటారు. వేసవి సెలవులలో పిల్లలు ఆడుకునే సమయంలో ఇలా ఉండడం చాలా విడ్డూరంగా అని అంటున్నారు. ఇప్పటికైనా చొరవ తీసుకోవాలని అన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు

## -భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ మే 23 ప్రజాకలం:ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని హనుమాన్,లక్ష్మీ నర్సింహ స్వామి రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు, నిల్వలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత ఖరీఫ్,రబీ సీజన్లకు సంబంధించిన ధాన్యం మిల్లుల్లో నిల్వ ఉండటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం సిఎంఆర్ రైస్‌ను కొనుగోలు చేయకపోవడమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో సీఎంఆర్ రైస్‌ను కొనుగోలు చేసి ఉంటే ప్రస్తుతం ఈ పరిస్థితి ఏర్పడేదే కాదన్నారు. ధాన్యంలో నల్లమచ్చ,తాలు వంటి సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా ఉంటుందని,అదే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని మిల్లర్లకు స్పష్టం చేశారు. తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు కల్పించవద్దని సూచించారు. రైతులు ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక నాయకులు అందుబాటులో ఉండి సమన్వయంతో వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు,నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రోజారాణి



డిటి బాలమణి తాహసిల్దార్ దశరథ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు మరియు మిల్లర్ల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# గుంపు మేస్త్రీ హఠావో.. తెలంగాణ బచావో

## : సెంట్రింగ్ కార్మికుల ధర్నాలో కల్వకుంట్ల కవిత

హైదరాబాద్: మే 23: ప్రజాకలం ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో నెలకొన్న ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా గుంపు మేస్త్రీ హఠావో... తెలంగాణ బచావో అనే నినాదంతో ముందుకు సాగుతున్న ట్లు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ గుత్తేదారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహాధర్నాకు కవిత సంఘీభావం ప్రకటించి పాల్గొన్నారు. కార్మికులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. సెంట్రింగ్ కార్మికులు 12 డిమాండ్లతో గత పది రోజులుగా ఆందోళన చేస్తున్నా,ఈ ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేకపోవడం అన్యాయమని కవిత విమర్శించారు. హైదరాబాద్ నగరంలో కనిపిస్తున్న అద్దాల మేడలు, అద్భుతమైన కట్టడాల వెనుక సెంట్రింగ్ కార్మికుల శ్రమ, చెమట ఎంతో అవి స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి గాలిలో వేలాడుతూ పనిచేసే కార్మికులను ప్రభుత్వం విస్మరిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రాబోయే రెండు రోజుల్లో సెంట్రింగ్ కార్మికుల నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే, కార్మికులకు న్యాయం జరిగే వరకు తానే స్వయంగా ధర్నాలో కూర్చుంటానని స్పష్టం చేశారు. సెంట్రింగ్ కార్మికులు అడుగుతున్న డిమాండ్లు ఏవీ గొంతెమ్మ కోరికలు కావని, అవన్నీ చాలా సహేతుకమైనవని కవిత పేర్కొన్నారు. బిల్డింగ్ నిర్మాణ కాంట్రాక్టు అగ్రిమెంట్లలలో సెంట్రింగ్ కార్మికుల పేర్లు చేర్చాలని, ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. స్క్వేర్ ఫీట్‌కు రూ. 51 కూలీ పెంచాలని, ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే ఇచ్చే నష్టపరిహారాన్ని రూ. 20 లక్షలకు పెంచాలని స్పష్టం చేశారు. కేవలం రూ. 2 లక్షల పని కోసం వెళ్లే కార్మికులు దాదాపు రూ. 15 లక్షల విలువైన మెటీరియల్‌ను తీసుకెళ్తుంటారని, కానీ వాటికి కనీస రక్షణ లేని పరిస్థితి ఉందన్నారు. సీఎం



రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక హైడ్రా పేరుతో ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లను కూల్చేస్తున్నారని, దీనివల్ల సెంట్రింగ్ కార్మికుల మెటీరియల్ సర్వనాశనమై తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టానికి ఇంటి యజమాని కానీ,ఇటు ప్రభుత్వం కానీ ఎలాంటి పరిహారం ఇవ్వడం లేదన్నారు. పది రోజులుగా పనులు బంద్ చేసి ధర్నా చేస్తున్నప్పటికీ, తమ పరిధిలోని కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్న సెంట్రింగ్ యాజమాన్యాల మానవత్వానికి ఆమె అభినందన లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కార్మికుల సమస్యలను పట్టించుకోకపోతే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఇక్కడి ప్రజలు, కార్మికులు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు. భవిష్యత్తులో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన వెంటనే సెంట్రింగ్ కార్మికులు, యాజమాన్యాలు కోరిన అన్ని డిమాండ్లను నెరవేరుస్తామని కవిత హామీ ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలో 186 చోట్ల వెయ్యి నుంచి రెండు వేల గజాల స్థలాన్ని అసోసియేషన్ల కోసం కేటాయిస్తామని, అలాగే ప్రతి మండలంలోనూ సెంట్రింగ్ కార్మికుల సంఘాల ను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# పొలాల్లో అగ్నిప్రమాదం.. రైతులకు భారీ నష్టం.



సిద్దిపేట ప్రజాకలం మే 23: రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ప్రమాదవశాత్తు పొలాల్లో మంటలు చెలరేగి సుమారు 10 నుంచి 15 ఎకరాల వరకు ఉన్న వరిగడ్డి పూర్తిగా దగ్ధమైంది. దీంతో పశువుల కోసం నిల్వ ఉంచిన గడ్డిని కోల్పోయిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే జగ్గా మహిపాల్‌కు చెందిన రెండెకరాల పొలంలో మంటలు వ్యాపించి డ్రిప్ పైపులు, అస్తి పైపులు, ప్లాస్టిక్ పైపులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో సుమారు రూ. 50 వేల మేర నష్టం సంభవించినట్లు రైతు తెలిపారు.

ఇక నీల నర్సింలుకు చెందిన సుమారు 150 మీటర్ల సర్వీస్ వైరు షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిబూడిదైంది. ఇతర రైతులకు చెందిన గడ్డి గుట్టలు కూడా మంటల్లో దగ్ధమై నష్టం వాటిల్లినట్లు సమాచారం. సమాచారం అందుకున్న స్థానికులు, రైతులు కలిసి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే పెద్ద ఎత్తున నష్టం జరిగినట్లు రైతులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com